



# తొలివార్త
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com



**రిపోర్టర్లు కావలెను...**

తొలివార్త తెలుగు దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్చార్జిలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించవలసిన నెంబరు : 90108 80040



ప్రచురణ : రంగారెడ్డి  ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్  సంపుటి : 01  సంచిక : 287  వెల : 4  పేజిలు : 08  మంగళవారం 24 - 03 - 2026


## మూసీ అభివృద్ధిని
# ఆపేస్తాం అనకండి

- కావాలంటే ఆ ముగ్గురితో ప్రత్యేక కమిటీ
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తున్నాం
- మానవ తప్పిదాల వల్లే ఇవాళ అనేక సమస్యలు వస్తున్నాయి
- దూరం తగ్గించేందుకు మూసీపై ఎలివేటెడ్ కారిడార్లు వేస్తాం
- రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడవద్దని మూసీ ప్రాంత ప్రజలను కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు
- శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన
- మూసీ నది అభివృద్ధిలో భాగంగా ఎవరినీ నిరాశ్రయులను చేయమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం



**తొలివార్త, హైదరాబాద్, మార్చి 23 :**
మూసీ నది అభివృద్ధిలో భాగంగా ఎవరినీ నిరాశ్రయులను చేయమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మూసీ పరిధిలో ఉన్న బాధితులందరికీ పునరావాసం కల్పిస్తామన్నారు. మెరుగైన జీవన విధానానికి కావాల్సిన ప్రమాణాలు, విద్య, వైద్య సదుపాయాలు కల్పించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ తగిన న్యాయం చేస్తామని శాసనమండలిలో ప్రకటించారు. రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడవద్దని మూసీ ప్రాంత ప్రజలను కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ చారిత్రక - మిగతా 2 లో

## ప్రభుత్వ ఉద్యోగులకు
# గుడ్ న్యూస్



- అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పిన మల్లు భట్టి విక్రమార్క
- మూడు డీఏ బకాయిలను త్వరలోనే క్లియర్ చేస్తామన్న మల్లు భట్టి
- గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో పెట్టిందని విమర్శ
- ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బకాయిలు విడుదల చేస్తున్నామని వెల్లడి

**తొలివార్త, హైదరాబాద్, మార్చి 23 :**
తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డీఏ బకాయిల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు స్పష్టతనిచ్చింది. అసెంబ్లీలో - మిగతా 2 లో


2 లో

### ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా ఇస్తున్నారు

- హరీశ్ రావు ఆగ్రహం
- బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మాట్లాడిన హరీశ్ రావు
- ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్న హరీశ్ రావు
- తొలి బడ్జెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత రూ.12 వేలకు తగ్గించారని ఆరోపణ
- బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని విమర్శ

## భారత్‌కు ఊహించని
# సవాళ్లు ఎదురయ్యాయి

- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- పశ్చిమాసియా సంక్షోభంతో భారత్‌కు ఊహించని సవాళ్లు ఎదురయ్యాయి
- లోక్ సభలో ప్రధాని మోదీ ప్రసంగం
- పశ్చిమాసియా సంక్షోభం భారత్‌కు ఆర్థికంగా, భద్రతాపరంగా పెను సవాల్ అని ప్రధాని మోదీ
- కోటి మంది ప్రవాస భారతీయుల భద్రతకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్న ప్రధాని
- ఇప్పటికే 3.75 లక్షల మంది భారతీయులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారని వెల్లడి



**తొలివార్త, ఢిల్లీ, మార్చి 23 :**
పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం కారణంగా భారత్ ఊహించని సవాళ్లను ఎదుర్కొంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం లోక్‌సభలో వెల్లడించారు. ఈ యుద్ధం గల్ఫ్ దేశాల్లోని భారతీయులపై, దేశ వాణిజ్యంపై, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు వారాలుగా కొనసాగుతున్న ఈ సంక్షోభంపై విదేశాంగ మంత్రి జైశంకర్, కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇప్పటికే సభకు వివరించారని గుర్తుచేశారు. ఈ సంక్షోభానికి త్వరగా పరిష్కారం కనుగొనాలని ప్రపంచ దేశాలన్నీ కోరుకుంటున్నాయని తెలిపారు.

**ఇంధన సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు**

భారత్‌కు అవసరమైన ముడిచమురు, గ్యాస్, ఎరువులు వంటివి పెద్ద మొత్తంలో హర్మూజ్ జలసంధి నుంచే వస్తాయని ప్రధాని మోదీ గుర్తుచేశారు. యుద్ధం కారణంగా ఈ మార్గంలో నౌకల రాకపోకలు - మిగతా 2 లో

## ఇరాన్‌తో యుద్ధాన్ని
## తాత్కాలికంగా ఆపేస్తున్నాం


2 లో

- డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన
- 5 రోజుల పాటు యుద్ధాన్ని నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటన
- రెండు రోజులుగా ఇరాన్, అమెరికా మధ్య జరిగిన చర్చలు సానుకూలంగా సాగాయని వెల్లడి
- ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు ఆపేస్తున్నామని ప్రకటన



2 లో

### ఏప్రిల్ 1 నుంచి కొత్త పన్ను చట్టం అమలు

- మారనున్న పన్నుల విధానం
- ప్రస్తుత ఫైలింగ్‌కు పాత చట్టమే వర్తిస్తుందన్న అధికారులు
- వేతన జీవులకు పెరగనున్న హెచ్‌ఆర్‌ఏ, విద్య, హాస్టల్ అలవెన్సులు
- పన్ను తగ్గింపులకు కఠినతరం కానున్న డాక్యుమెంటేషన్ నిబంధనలు
- ఫైనాన్షియల్, అసెస్‌మెంట్ ఇయర్ స్థానంలో 'ట్యాక్స్ ఇయర్'


2 లో

### ఆ 30 నిమిషాల జూమ్ కాల్ ఏపీ తలరాతనే మార్చేసింది

- ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్
- అనకాపల్లి జిల్లా రాజయ్యపేట వద్ద ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ పరిశ్రమకు భూమిపూజ
- హాజరైన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామి, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి నారా లోకేశ్
- ఆసక్తికర ప్రసంగించిన నారా లోకేశ్
- 2019 నుంచి తన ప్రయత్నాలను వివరించిన మంత్రి

## ఏపీపై నమ్మకం ఉంచినందుకు
# ధన్యవాదాలు


2 లో

- ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలో పవన్
- ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్
- రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటుపై హర్షం
- ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి అవకాశాలు
- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడి
- ఆధునిక టెక్నాలజీతో పర్యావరణానికి హాని కలగకుండా చూడటం అభినందనీయం అన్న పవన్

## ఏపీలో
# అతిపెద్ద స్టీల్ ప్లాంట్

- శంకుస్థాపన చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామి
- అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు నేడు భూమిపూజ
- రాజయ్యపేటలో రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో ప్లాంట్ ఏర్పాటు
- హాజరైన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామి, పవన్ కల్యాణ్, నారా లోకేశ్
- 2029 నుంచి ఉత్పత్తి ప్రారంభం లక్ష్యంగా నిర్మాణం
- స్టీల్ ప్లాంట్ నిర్మాణ నమూనాను సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి కుమారస్వామికి వివరించిన లక్ష్మీ మిట్టల్..



**తొలివార్త, అమరావతి, మార్చి 23 :**
ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా నక్కపల్లి సమీపంలోని రాజయ్యపేటలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు నేటి సాయంత్రం భూమిపూజ నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఈ ప్లాంట్ కీలకం కానుంది. ఈ కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్సెలార్ మిట్టల్ అధినేత లక్ష్మీ మిట్టల్, కంపెనీ ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం వారు - మిగతా 2 లో

# సంపాదకీయం

## పొరుగున మరో సెగ



రాబోయే ఐదురోజులు యుద్ధవిరామాన్ని పాటించాలని పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ నిర్ణయానికి వచ్చాయి. ఈద్‌ఉల్‌ఫితర్ సందర్భంగా ఘర్షణలకు కాస్తంత విరామం ఇవ్వాలని సౌదీ అరేబియా, ఖతార్, తుర్కియే కోరినమేరకు తాను ఈ నిర్ణయం తీసుకున్నట్టు పాకిస్థాన్ ప్రకటించింది. అఫ్ఘానిస్థాన్ ఏమాత్రం కాలుదువ్వినా, పాకిస్థాన్‌మీద డ్రోన్ దాడుల వంటివి జరిగినా తాము తక్షణమే భీకరదాడులకు ఉపక్రమిస్తామని పాక్ హెచ్చరించింది. పాక్ నిర్ణయంమీద తనకు ఏ అభ్యంతరం లేదని, అలాగే కానిద్దామని అఫ్ఘానిస్థాన్ కూడా ప్రకటించడంతో రాబోయే ఐదురోజులు కాస్తంత విరామం, కొద్ది ప్రశాంతత. పాకిస్థాన్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని మెచ్చుకోవాల్సిన అవసరమేమీ లేదు. కాబూల్‌లోని ఒక చికిత్సా కేంద్రంమీద వైమానికదాడులతో నాలుగువందలమంది ప్రాణాలు హరించిన పాకిస్థాన్, అంతర్జాతీయంగా వచ్చిన అపకీర్తిని, అప్రదిష్టనూ ఇలా కాస్తంత కడుక్కొనే ప్రయత్నం చేస్తోంది. అఫ్ఘానిస్థాన్‌లో పెద్దసంఖ్యలో మృతదేహాలను ఖననం చేస్తున్న దృశ్యాలు సోషల్‌మీడియాలో విస్తృతంగా ప్రచారమైనాయి. రెండువేల పడకల డ్రగ్ ట్రీట్‌మెంట్ అండ్ రీహాబిలిటేషన్ సెంటర్ మీద పాక్‌విమానాలు విరుచుకుపడటంతో ఈ మరణాలు సంభవించాయని, వందలాదిమంది రోగులు గాయపడ్డారని అఫ్ఘానిస్థాన్ ప్రకటించింది. తాను ఉగ్రస్థావరాలమీదే దాడులు చేశానని పాకిస్థాన్ చెప్పుకుంటోంది. మాదకద్రవ్యాల సాగు, ప్రపంచవ్యాప్త సరఫరాల్లో అఫ్ఘానిస్థాన్‌కు ఉన్న చెడ్డపేరు తెలిసిందే. మత్తుకు అలవాటుపడినవారి సంఖ్య కూడా ఇక్కడ విపరీతంగా పెరిగిపోయింది. తాలిబాన్ అధికారంలోకి వచ్చిన తరువాత, రవాణాను నియంత్రించకపోయినా, జనం మత్తువదిల్చే అంశంలో శ్రద్ధపెట్టిందని అంటారు. అందులో భాగంగానే, ఇప్పుడు దాడికి గురైన పునరావాసకేంద్రాన్ని సైతం ఇటీవలికాలంలో భారీగా విస్తరించి, ఆధునికీకరించింది. తాను ఉగ్రవాద స్థావరాలనే ధ్వసం చేశానని పాకిస్థాన్ అంటున్నప్పటికీ, ఈ దాడిలో ఒమీద్ పునరావాసకేంద్రం నేలమట్టమైన దృశ్యం స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. అది రీహాబిలిటేషన్ సెంటర్ కాదని, తెహ్రీక్‌ఎతాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ) టెర్రరిస్టుల సెంటరని పాకిస్థాన్‌కు స్పష్టమైన సమాచారం ఉండి, దాడి జరిపినపక్షంలో, ఆ మాటైనా నిర్దిష్టంగా చెప్పాలి, ఆయుధాగారంగా వాడుతున్నారనుకుంటే ఆధారాలతో నిరూపించాలి. అంతేకానీ, ఊచకోతకు పాల్పడి కూడా అడ్డగోలుగా సమర్థించుకోవడం సరికాదు. వైమానిక దాడుల అనంతరం రోగులను రక్షిస్తున్న చిత్రాలు ఏవీ కూడా పాక్ వాదనను సమర్థించడం లేదు. యావత్ ప్రపంచం దృష్టి ఇరాన్ యుద్ధంమీద ఉండగా, తనను ఎవరూ ప్రశ్నించరు, పట్టించుకోరు అన్న ధీమాతో పాకిస్థాన్ ఈ ఉన్మాదానికి పాల్పడింది. ఇజ్రాయెల్ అధినేత నెతన్యాహూ ఇలాగే గాజాలో ఆస్పత్రులను సైతం ఉగ్రవాదస్థావరాలుగా ముద్రవేసి, వందలాదిమంది రోగులను, వైద్యులను, బాలింతలను ఊచకోత కోశాడు. ఇరాన్‌మీద యుద్ధాన్ని ఆరంభించిన తొలిరోజునే 170మంది స్కూలు పిల్లలను టోమోహాక్ మిసైల్‌తో హత్యచేసిన అమెరికా ఆ పాపాన్ని తిరగి ఇరాన్‌మీదకు నెట్టివేసే ప్రయత్నం చేసింది. గాజా ఘాతుకాలను, ఇరాన్‌మీద యుద్ధాన్ని ఖండిస్తున్న పాకిస్థాన్ తానూ అదే దుర్మార్గమైన దారిలో నడుస్తోంది. అఫ్ఘానిస్థాన్‌తో యుద్ధంలో ఉన్నట్టుగా ప్రకటించిన పాకిస్థాన్, ఈ ఐదురోజుల విరామం తరువాత మళ్ళీ దాడులు కొనసాగించడం ఖాయం. తమ ఆస్పత్రిమీద దాడిచేసిన పాకిస్థాన్‌కు గట్టిజవాబు చెప్పి తీరుతానని తాలిబాన్ కూడా ప్రతిజ్ఞచేసింది. గత ఏడాది, అమెరికా అధ్యక్షుడు బగ్రాం ఎయిర్‌పోర్టు అప్పగింత విషయంలో తాలిబాన్‌మీద ఆగ్రహించి, ఫలితం అనుభవిస్తారని శపించిన తరువాతే పాకిస్థాన్ మరింతగా అఫ్ఘాన్‌మీద విరుచుకుపడటం ఆరంభించింది. మరోపక్క, భారత్‌తాలిబాన్ సాన్నిహిత్యం కూడా బలపడటం మొదలైంది. ఒకరినొకరు సమర్థించుకోవడంతో మొదలై, పరస్పరం రాకపోకలవరకూ అది విస్తరించింది. అయితే, అఫ్ఘానిస్థాన్‌పాకిస్థాన్ యుద్ధం ఎక్కువకాలం సాగితే అనేకశక్తుల ప్రవేశంతో మరింత విస్తరించి, ప్రమాదకరంగా పరిణమించవచ్చు. అల్‌ఖాయిదా, ఇస్లామిక్ స్టేట్ ఇత్యాది ఉగ్రసంస్థలకు తిరిగి ఊపిరివస్తే అది యావత్ ప్రపంచానికే ప్రమాదం.

## ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్

**మొదటిపేజీ తరువాయి –** శిలాఫలకం ఆవిష్కరించారు. అంతకుముందు, స్టీల్ ప్లాంట్ నిర్మాణ నమూనాను లక్ష్మీ మిట్టల్.. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి కుమారస్వామికి వివరించారు. అనంతరం, నేతలందరూ ప్లాంట్ స్థలంలో ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను సందర్శించారు. రాజయ్యపేటలో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ ద్వారా ఏడాదికి 17.8 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. నిర్మాణ పనులు పూర్తి చేసి 2029 నుంచి ఉత్పత్తిని ప్రారంభించాలని కంపెనీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ భారీ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చగలదని అంచనా వేస్తున్నారు. దీనిద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## ఇరాన్‌తో యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి –** పశ్చిమాసియాలో యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌పై యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నామని ఆయన తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. 5 రోజుల పాటు యుద్ధాన్ని నిలిపివేస్తున్నామని వెల్లడించారు. ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు ఆపేస్తున్నట్లు చెప్పారు. రెండు రోజులుగా ఇరాన్‌తో జరిగిన చర్చలు సానుకూలంగా సాగాయని పేర్కొన్నారు. "గత రెండు రోజులుగా అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు సానుకూలంగా జరిగాయని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ఇరుదేశాల మధ్య జరిగిన చర్చల నేపథ్యంలో ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై అన్ని రకాల సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయాలని ఆదేశించాను" అని ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో తాము శాంతికోసం కృషి చేస్తామని ట్రంప్ తెలిపారు. మరోవారం రోజుల పాటు చర్చలు జరిగే అవకాశం ఉందని అన్నారు. చర్చల ఫలితంపై ఆధారపడి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

**మొదటిపేజీ తరువాయి –** బడ్జెట్ పై చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన మూడు డీఏ బకాయిలను తమ ప్రభుత్వం త్వరలోనే క్లియర్ చేయబోతున్నట్లు ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ. 40 వేల కోట్లకు పైగా బిల్లులను పెండింగ్‌లో పెట్టిందని, అందులో ఉద్యోగులకు చెల్లించాల్సిన వాటానే రూ. 4,571 కోట్లు ఉందని భట్టి విక్రమార్క వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ బకాయిలను మానవతా కోణంలో విడుదల చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రిటైర్మెంట్ ప్రయోజనాలను కూడా గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, వాటిని కూడా త్వరలోనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, అలాగే ఉద్యోగుల కోసం క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కూడా అందజేశామని గుర్తుచేశారు.

## ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా ఇస్తున్నారు

**మొదటిపేజీ తరువాయి –** ఏవైనా ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన శాసనసభలో మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని అన్నారు. ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఒక్క సీజన్‌కే ఇస్తున్నారని ఆరోపించారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. గత రెండు బడ్జెట్‌లలో పెట్టిన పంటల బీమా ఈ బడ్జెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బడ్జెట్‌లలో పెట్టారని గుర్తు చేశారు. కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్‌ను త్వరలో ప్రారంభిస్తామని చెప్పి గత బడ్జెట్‌లో చెప్పి ఈసారి ఆ ప్రస్తావన కూడా తేలేదని విమర్శించారు.

# ఏపీపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు

**మొదటిపేజీ తరువాయి –** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ఏర్పాటు చేయనున్న భారీ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన జరిగింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద రాజయ్యపేటలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో, లక్ష మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంయుక్త భాగస్వామ్యంతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. దీని ద్వారా ఏటా 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష



మందికి ఉపాధి లభించడం అనేది ఈ ప్రాంత యువతకు గొప్ప వరం. ఆంధ్రప్రదేశ్‌పై, మా ఎన్డీయే ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ఇంత భారీ పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చినందుకు ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్, సీఈఓ దిలీప్ ఉమెన్‌లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. పర్యావరణ శాఖ మంత్రి హోదాలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. "ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కర్బన ఉద్గారాలను (కార్బన్ ఫుట్‌ప్రింట్) పరిమితం చేసేలా ఈ ప్లాంట్‌ను నిర్మిస్తున్నారని తెలుసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్న సంస్థలను మేం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాం" అని వివరించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, అవసరమైన అన్ని సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, హోం మంత్రి అనిత, ఇతర మంత్రులు, ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆ 30 నిమిషాల జూమ్ కాల్ ఏపీ తలరాతనే మార్చేసింది

**మొదటిపేజీ తరువాయి -**

ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా రాజయ్యపేట వద్ద ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, ఈ ప్రాజెక్టును సాధించడం వెనుక ఉన్న సుదీర్ఘ ప్రయాణాన్ని, పట్టుదలను వివరిస్తూ భావోద్వేగ ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు హెచ్.డి. కుమారస్వామి, శ్రీనివాస వర్మ, ఆర్సెలర్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, ఈ భూమిపూజ కేవలం ఒక పరిశ్రమకు శంకుస్థాపన కాదని, ఇది ఆంధ్రప్రదేశ్ పై, భారతదేశంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. ఈ ప్రాజెక్టు వెనుక ఉన్న తన ప్రయత్నాలను లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "2019 జనవరిలో దావోస్‌లో ఆదిత్య మిట్టల్‌ను కలవడానికి ప్రయత్నించాను. కానీ ఆయన నాకు సమయం ఇవ్వలేదు. అయినా పట్టువదలలేదు. టాటా గ్రూప్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన్ను కలిసి, ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు పెట్టుబడి పెట్టకూడదని అడిగాను. అప్పటికే తాము ఇతర రాష్ట్రాలను పరిశీలిస్తున్నామని ఆయన వినయంగానే అయినా నిక్కచ్చిగా చెప్పారు. అయినా నేను పట్టుదలతో, ఒకవేళ మీ ప్రాజెక్టు అక్కడ కార్యరూపం దాల్చకపోతే, ఆంధ్రప్రదేశ్ మీకోసం సిద్ధంగా ఉంటుందని చెప్పాను. అది కేవలం ఆత్మవిశ్వాసం కాదు, మాకున్న దృఢ సంకల్పం" అని లోకేశ్ వివరించారు. సంవత్సరాలు గడిచాయని, 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అద్భుత విజయాన్ని అందించి, మరోసారి సేవ చేసే అవకాశం కల్పించారని లోకేశ్ తెలిపారు. "తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రోజు కూడా వృథా చేయకుండా వేగంగా పనులు ప్రారంభించాం. 2024 సెప్టెంబర్ 22, ఆదివారం రాత్రి 8:30 గంటలకు ఆదిత్య మిట్టల్‌తో నేను చేసిన 30 నిమిషాల జూమ్ కాల్, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును శాశ్వతంగా మార్చివేసిందని నేను నమ్ముతున్నాను. ఆ కాల్ ఫలితంగానే, భారత దేశ చరిత్రలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ పెట్టుబడులలో ఒకదాన్ని మనం సాధించగలిగాం. ఇదే వ్యాపార సౌలభ్యం అంటే.. ఇదే నూతన ఆంధ్రప్రదేశ్" అని లోకేశ్ గర్వంగా ప్రకటించారు. తన పాదయాత్ర అనుభవాన్ని పంచుకుంటూ, "2023లో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కిలోమీటర్ల పాదయాత్ర చేశాను. గంగాధర నెల్లూరులో మోహన అనే రోడ్డు పక్కన బజ్జీలు అమ్ముకునే మహిళను కలిశాను. ఆమె గత 30 ఏళ్లుగా అక్కడే బజ్జీలు అమ్ముతూ, భర్తను మద్యానికి కోల్పోయినా, సంపాదించిన ప్రతి రూపాయిని కూడబెట్టి ఇద్దరు పిల్లలను చదివించింది. 'మీకు నేనేం చేయాలి?' అని అడిగితే, 'నాకు సంక్షేమ పథకాలు వద్దు, నా పిల్లలకు ఉద్యోగాలు కల్పించండి, చాలు' అని ఆమె చెప్పిన మాట నా ప్రయాణమంతా నన్ను వెంటాడింది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని మేం ఇచ్చిన హామీకి ఆ తల్లే స్ఫూర్తి" అని లోకేశ్ భావోద్వేగంగా చెప్పారు. ఈరోజు ఈ భూమిపూజ కార్యక్రమం తనకు చాలా ప్రత్యేకమని, ఆంధ్రప్రదేశ్ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోగలుగుతున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. "కఠోర శ్రమ, పట్టుదల, నమ్మకం వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పుడు మనం ఇప్పటికే స్థిరపడిన రాష్ట్రాలతో పోటీ పడుతూ, దేశంలోనే నంబర్ వన్ పెట్టుబడుల గమ్యస్థానంగా మారాం. ప్రపంచ స్థాయి కార్పొరేట్లను ఆకర్షించి, రికార్డు సమయంలో భూములు అప్పగించి, ప్రాజెక్టులు ప్రారంభించే మా సామర్థ్యానికి ఈ భూమిపూజే నిదర్శనం. అత్యాధునిక టెక్నాలజీ, హై-గ్రేడ్ స్టీల్ ఉత్పత్తిలో ప్రత్యేకత కలిగిన ఈ స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికి వస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఒకటి" అని లోకేశ్ తన ప్రసంగాన్ని ముగించారు.

# భారత్‌కు ఊహించని సవాళ్లు ఎదురయ్యాయి

**మొదటిపేజీ తరువాయి –**

సవాలుగా మారాయని అన్నారు. "అయినప్పటికీ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడకుండా మా ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది" అని ఆయన వివరించారు. దేశం తన ఎల్పీజీ అవసరాల్లో 60 శాతం దిగుమతి చేసుకుంటున్నందున, సరఫరాలో అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుని దేశీయ వినియోగదారులకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తిని కూడా పెంచుతున్నట్లు చెప్పారు.

**వ్యూహాత్మక చర్యలతో పెరిగిన ఇంధన భద్రత**

గత 11 ఏళ్లలో ఇంధన భద్రత కోసం తమ ప్రభుత్వం తీసుకున్న వ్యూహాత్మక చర్యలను ప్రధాని మోదీ వివరించారు. గతంలో కేవలం 27 దేశాల నుంచి ముడి చమురు, ఎల్ఎన్జీ, ఎల్పీజీ వంటివి దిగుమతి చేసుకోగా, నేడు 41 దేశాల నుంచి దిగుమతి చేసుకునే స్థాయికి చేరామని తెలిపారు. సంక్షోభ సమయాల కోసం ముడి చమురు నిల్వలకు ప్రాధాన్యత ఇచ్చామని, ప్రస్తుతం దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని 64 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా పెంచేందుకు పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఇవి కాకుండా ఆయిల్ కంపెనీల వద్ద ఉండే నిల్వలు అదనమని అన్నారు. చమురు, గ్యాస్ సరఫరాలు నిరంతరాయంగా కొనసాగేలా వివిధ దేశాలతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, గల్ఫ్, ఇతర సముద్ర మార్గాలను నిశితంగా గమనిస్తున్నామని మోదీ పేర్కొన్నారు.

**పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి**

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ సంక్షోభం భారత్‌కు ఆర్థిక, జాతీయ భద్రత, మానవతా పరమైన సవాళ్లను సృష్టిస్తోందని వివరించారు. "యుద్ధంలో చిక్కుకున్న దేశాలతో, దాని ప్రభావానికి గురైన దేశాలతో భారత్‌కు విస్తృతమైన వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. మనకు అవసరమైన ముడి చమురు, గ్యాస్‌లో సింహభాగం ఈ ప్రాంతం నుంచే దిగుమతి అవుతోంది. ఇతర దేశాలతో మన వాణిజ్యానికి ఈ ప్రాంతం ఒక ముఖ్యమైన మార్గం కూడా. అందువల్ల, ఈ యుద్ధం మనపై తీవ్ర ప్రభావం చూపుతోంది" అని మోదీ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో సుమారు కోటి మంది భారతీయులు నివసిస్తూ, పనిచేస్తున్నారని, అలాగే వాణిజ్య నౌకల్లో పనిచేసే భారత సిబ్బంది సంఖ్య కూడా చాలా ఎక్కువని, ఈ కారణాల వల్ల భారత్ ఆందోళన సహజంగానే ఎక్కువగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

**ప్రవాస భారతీయుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం**

సంక్షోభ ప్రాంతాల్లోని భారతీయుల భద్రత, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. "యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ప్రభావిత దేశాల్లోని ప్రతి భారతీయుడికి అవసరమైన సహాయాన్ని అందిస్తున్నాం. నేను స్వయంగా రెండు దఫాలుగా చాలా పశ్చిమాసియా దేశాల అధినేతలతో ఫోన్‌లో మాట్లాడాను. భారతీయులకు పూర్తి భద్రత కల్పిస్తామని వారంతా హామీ ఇచ్చారు" అని తెలిపారు. దురదృష్టవశాత్తు కొందరు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు గాయపడ్డారని చెబుతూ, వారి కుటుంబాలకు అవసరమైన మద్దతు అందిస్తున్నామని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందేలా చూస్తున్నామని వివరించారు. ఇప్పటికే 3,75,000 మందికి పైగా భారతీయులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారని, ఒక్క ఇరాన్ నుంచే 700 మంది మెడికల్ విద్యార్థులతో సహా వెయ్యి మంది వచ్చారని తెలిపారు. గల్ఫ్ దేశాల్లోని భారతీయ పాఠశాలల్లో 10, 12వ తరగతి పరీక్షలను సీబీఎస్ఈ రద్దు చేసిందని, విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.


పశ్చిమాసియా సంక్షోభం రైతులపై ప్రభావం చూపకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. "రైతులకు అవసరమైన ఎరువుల నిల్వలు దేశంలో పుష్కలంగా ఉన్నాయి. ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు వేయడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాం. గత కొన్నేళ్లుగా మేం తీసుకున్న చర్యల వల్ల వివిధ మార్గాల్లో ఎరువుల దిగుమతి సాధ్యమైంది. రైతులకు 'మేక్ ఇన్ ఇండియా' ఎరువుల ప్రత్యామ్నాయాన్ని కూడా ఇచ్చాం" అని ఆయన వివరించారు. డీజిల్‌పై ఆధారపడటాన్ని తగ్గించేందుకు రైతులకు 22 లక్షలకు పైగా సోలార్ పంపులను అందజేసినట్లు గుర్తుచేశారు.

# ఏప్రిల్ 1 నుంచి కొత్త పన్ను చట్టం అమలు

**మొదటిపేజీ తరువాయి –** భారత్‌లో కొత్త ఆదాయపు పన్ను చట్టం-2025ను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ కొత్త చట్టం ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. అయితే, ఈ మార్పు కారణంగా ప్రస్తుత పన్ను రిటర్నుల ఫైలింగ్‌పై చెల్లింపుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఫైలింగ్ ప్రక్రియ మొత్తం ప్రస్తుతం అమల్లో ఉన్న 1961 చట్టం ప్రకారమే కొనసాగుతుందని హామీ ఇచ్చారు. 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు (2025-26 ఆర్థిక సంవత్సరం) ఆర్జించే ఆదాయానికి పాత చట్టం ప్రకారమే పన్నులు లెక్కించి, రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి సంపాదించే ఆదాయానికి మాత్రమే కొత్త చట్టం వర్తిస్తుందని నిపుణులు వివరించారు. ప్రభుత్వం ఈ మార్పును దశలవారీగా, స్పష్టమైన ప్రణాళికతో అమలు చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ), 'ఆదాయపు పన్ను నిబంధనలు-2026'ను నోటిఫై చేసింది. దీని ప్రకారం వేతన జీవులకు పలు ఊరటనిచ్చే మార్పులు చేశారు. ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్‌ఆర్‌ఏ) మినహాయింపు పరిమితిని పెంచారు. 50 శాతం హెచ్‌ఆర్‌ఏ స్లాబులోకి మరిన్ని నగరాలను చేర్చారు. పిల్లల ఎడ్యుకేషన్ అలవెన్స్‌ను నెలకు రూ.3,000, హాస్టల్ అలవెన్స్‌ను నెలకు రూ.9,000 వరకు పెంచారు. అదే సమయంలో హెచ్‌ఆర్‌ఏ, ఇతర పన్ను తగ్గింపుల కోసం డాక్యుమెంటేషన్, డిక్లరేషన్ నిబంధనలను కఠినతరం చేశారు. ఈ కొత్త విధానంలో భాగంగా 'ఫైనాన్షియల్ ఇయర్', 'అసెస్‌మెంట్ ఇయర్' అనే పదాల స్థానంలో 'ట్యాక్స్ ఇయర్' అనే ఒకే పదాన్ని ప్రవేశపెట్టనున్నారు. ఫైలింగ్‌ను సులభతరం చేసేందుకు పన్ను ఫారమ్‌లను కూడా పూర్తిగా మార్చి, కొత్త నంబర్లను కేటాయించనున్నారు. దీనివల్ల ఫైలింగ్ ప్రక్రియలో స్పష్టత పెరిగి, సందిగ్ధత తగ్గుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మూసీ అభివృద్ధిని ఆపేస్తాం అనకండి

**మొదటిపేజీ తరువాయి –** నగరం, అనేక సరస్సులు, చెరువులు, గొప్ప కట్టడాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మానవ తప్పిదాల వల్లే ఇవాళ అనేక సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ఆదాయ మార్గాలు పెరిగి ప్రతి కుటుంబంలో కార్లు పెరిగాయని, ట్రాఫిక్ రద్దీ పెరగడం వల్లే మెట్రో, ఎంఎంటీఎస్ విస్తరించుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ బాగా పెరిగిందని, రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామన్న ఆయన, కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తామన్నారు. రోడ్లను అండర్ పాస్‌లు, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్లుగా విభజించామని, ఎక్కడా ట్రాఫిక్ ఆగకూడదనేదే తమ ప్రధాన లక్ష్యమన్నారు.



**మెట్రోను మరో 76 కిలోమీటర్లు :** హైదరాబాద్‌లో మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ కంపెనీ ముందుకు రాలేదన్న సీఎం, కేంద్ర ప్రభుత్వ నిబంధన వల్ల మెట్రోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రూ.15 వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకున్నామని, మెట్రోను మరో 76 కిలోమీటర్లు విస్తరించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగర శివార్ల నుంచి వచ్చే ఉద్యోగుల సంఖ్య బాగా పెరిగిందన్న ఆయన, మెట్రో విస్తరణపై కేంద్రం కూడా సానుకూలంగా స్పందించిందని పేర్కొన్నారు. శామీర్‌పేట, మేడ్చల్ వైపు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామని, దానికోసం కేంద్ర సంస్థలతో మాట్లాడి భూమి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. పైన విమానాలు ఎగిరితే, కింద అండర్ టన్నెల్ వచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

**రోడ్ల విస్తరణకు ఇబ్బందులు :** జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి ప్రాంతాల్లో రోడ్ల విస్తరణకు ఇబ్బందులు ఉన్నాయని, వాహనాలు సిగ్నల్స్ వద్ద ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్నామని, అక్కడ ఉన్న చిరు వ్యాపారులకు ఇతర చోట్ల స్థలం కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో పలుచోట్ల మల్టీ లెవల్ కారు పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామని, హిల్ట్ పాలసీ కింద పరిశ్రమలకు వినియోగ మార్పిడీ చేస్తున్నట్లు వెల్లడించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుంటే దిల్లీ మాదిరిగా హైదరాబాద్‌లో కాలుష్యం పెరిగిపోతుందని చెప్పారు. ఓఆర్ఆర్ లోపల పలుచోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నట్లు పేర్కొన్నారు. దూరం తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్లు వేస్తున్నామన్న సీఎం, సిటీ మధ్య నుంచి అన్ని ప్రాంతాలకు వెళ్లేలా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్ల వల్ల హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని చెప్పారు. డ్రైనేజీ వ్యవస్థను మారిస్తే మూసీ సుందరీకరణ త్వరగా పూర్తవుతుందన్న ఆయన, ప్యూర్ రీజియన్‌లో పరిశ్రమలు ఉంటాయని, 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తున్నామని, క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో ఇండస్ట్రియల్ సెక్టార్, రేర్‌లో అగ్రికల్చర్ సెక్టార్‌లు వస్తాయన్నారు.

**అలా అనొద్దు ప్లీజ్ :** ఆన్‌లైన్‌లోనే లైసెన్సులు రెన్యువల్ చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి విషయం వచ్చేసరికి అందరూ ఒక్కటి కావాలని సభ్యులకు సూచించారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు మాట్లాడదామని కోరారు. పరిపాలన అంతా ఒకే గొడుగు కిందకు తెచ్చామని చెప్పారు. మూసీ నది వల్ల నల్గొండ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నట్లు సూచించిన రేవంత్, పనులు చేయనివ్వం, ఆపేస్తాం, అని మాత్రం అనవద్దని కోరారు. అవసరమైతే మీ సూచనలు, సలహాల కోసం మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం, డిప్యూటీ సీఎం భట్టి సారథ్యంలో కమిటీ వేస్తామని తెలిపారు. "మన నగరం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధానంగా మానవ తప్పిదాలే. రవాణాలో రోడ్లు, రైల్వే, ఎయిర్ పోర్ట్ వంటివి కీలక పాత్ర పోషిస్తాయి. తెలంగాణను మూడు జోన్లుగా విభజించడం జరిగింది. క్యూర్, ప్యూర్, రేర్‌గా చేసుకున్నాం. అత్యధికంగా జనాభా వినియోగిస్తున్న మెట్రోను విస్తరించే దిశగా వెళ్తున్నాం.

# రాజు కంప్యూటర్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకుడు హఠాత్ మరణం

**భద్రాద్రి జిల్లా మార్చి 23 (తొలి వార్త) :**మణుగూరు పట్టణ కేంద్రంలో రాజు కంప్యూటర్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకుడు సోమవారం నాడు హఠాత్తుగా మరణించాడు, పట్టణంలోని స్థానికులు ఆయన గురించి మాట్లాడుతూ, రాజు అంటేనే యువతకు మరియు స్థానిక ప్రజలకు భవిష్యత్తు భరోసా అని చెప్పవచ్చు. ఎందుకంటే ఎంతోమంది వేల సంఖ్యలో విద్యార్థులకు మరియు ఉద్యోగులకు స్థానికులకు భవిష్యత్ తరాలకు ఉన్నత చదువులకు వెళ్ళేటటువంటి వారికి మరియు విద్యను అభ్యసించి మధ్యలో మానేసినటువంటి విద్యార్థు లకు మరియు చదువును మధ్యలో ఉన్న అర్ధాంతరంగా మానేసినటువంటి యువతకు నిరుద్యోగులకు అనేకమందికి భవిష్యత్తు జీవనాధారం చూపినటువంటి వ్యక్తి, రాజు. కంప్యూటర్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకుడు రాజు లాంటి వ్యక్తి, హఠాత్ మరణం చెందాడంటే చాలా బాధాకరమైన విషయం అని ఎంతో చింతిస్తున్నామని పట్టణ స్థానికులు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎవరు రాజు యొక్క సేవలను గుర్తించిన గుర్తించకపోయినా, రాజు, దగ్గర కంప్యూటర్ నేర్చుకోవడానికి పోయినటువంటి విద్యార్థులు ప్రతి ఒక్కరికి ఆయన ఒక ఆదర్శం.. వాళ్ల భవిష్యత్తుకు ఆయన ఒక నిదర్శనం.! ఎందుకంటే విద్యార్థుల పట్ల ఎడ్యుకేషన్ పట్ల ఏ రోజు కూడా డబ్బుకు ప్రాధాన్యం ఇవ్వలేదు ఎంతసేపటికి నా స్టూడెంట్, నా విద్యార్థి, నా వాడు నా కుటుంబం అనే భావన తోటి ఎంతోమంది విద్యార్థులకు ప్రజలకు ఆయన యొక్క సేవను కృషిని అందించి యువతీ యువకులను ప్రోత్సహించి, ఎంతోమంది ఉన్నత స్థాయిలో విద్యార్థులు ఉన్నారు. జీవనాధారం పొందుతున్నారు. అని అంటే ఆయన ఒక మార్గదర్శకంగా ఉన్నారు. అంటే ఆయన ఎంతటి గొప్పమనసో తెలుసుకోవచ్చు. ఎంతోమంది ఎందరో ఇన్స్టిట్యూట్ లు పెట్టారు కానీ ఏ ఒక్కరు కూడా నిలదొక్కుకున్న పరిస్థితి లేదు అంతేకాకుండా, రాజు కంప్యూటర్ ఎడ్యుకేషన్ అంటే కేవలం డబ్బులు తీసుకుని విద్యను నేర్పించడమే కాదు ప్రభుత్వం నుంచి ఎలాంటి యువతకు జీవనాధారం



కావాలన్నా ఉచిత సేవలు, అందించారు ,చేసుకుంటూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలతోటి విద్యను అందిస్తూ ఎంతో మందికి భవిష్యత్తును ఇచ్చినటువంటి రాజు. అలాంటిది, మణుగూరులో ఆయన మరణం అనేది ప్రజల్లో మండల పరిషత్ ప్రాంతాల ప్రజలు విద్యార్థులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన వద్ద కంప్యూటర్ నేర్చుకున్నటువంటి యువతీ యువకులు పెద్దలు విద్యార్థులు విద్యార్థుల సంఘాలు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ ఎంతో ఆవేదనతో రాజు పట్ల సానుభూతిని చూపిస్తూ శోకసంద్రంలో మునిగిపోయారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం అంటే మణుగూరు మండల ప్రజలు,జీర్ణించుకోలేకపోతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే రాజు అంటేనే కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆయన కంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నటువంటి వ్యక్తి, రాజు. ఒక్క మాటలో చెప్పాలంటే రాజు యొక్క వ్యక్తిత్వం ఎలాంటిది అంటే ఎన్ని సమస్యలు ఉన్నా ఎన్ని కష్టాలు ఉన్న ఎంత ఒత్తిడి ఉన్న ఎటువంటి పరిస్థితులలో ఉన్న ఒక చిన్న చిరునవ్వుతోటి మనిషి జీవితం అంటే ఇదే అని చెప్పి కష్టాల్లో ఉన్న వ్యక్తికి నేను ఉన్నా అని చెప్పి ఒక ధైర్యం ఒక భరోసాను కల్పిస్తూ వారికి ఎంతగానో వెన్ను తట్టి అండగా ఉండి నిలబడి సపోర్ట్ చేసేటటువంటి వ్యక్తి. అలాంటి మహానుభావుడు, హఠాత్ మరణం చెందిండంటే పట్టణవాసులు పరిసర ప్రాంత ప్రజలు ఎంతగానో చింతిస్తున్నారు. ఆయన ఒక మరణం రేపటి విద్యార్థుల భవిష్యత్తులో కంప్యూటర్ విద్య అనేది మణుగూరులో ఉంటుందా.అనే ఒక ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది. అంటే ఈయన ఒక్క అమూల్యమైన సేవలు ఎంతటివో ఒక్కసారి మనం ఆలోచన చేయాలి. ఇటువంటి మహానుభావులు పదిమందిలో ఒక్కరుగా రేరుగా దొరుకుతారు అలాంటిది మణుగూరు విద్యార్థులు చేసుకున్నటువంటి పుణ్యమో లేక శాపము ఇంతటి మహానుభావుడిని కోల్పోవడం అనేది చాలా బాధాకరమైన విషయం. ఇతని గురించి మనం ఎంత ఎక్కువ మాట్లాడిన అది తక్కువే అవుతుంది ఎందుకంటే.. అన్నా అంటే చాలు నేనున్నా అంటూ వెన్ను తట్టి ధైర్యం చెబుతూ భవిష్యత్తులో మనం ఎలా ఉండాలి ఎలా ముందుకు సాగాలి అనేది భరోసా ఇస్తూ ఒక మార్గాన్ని చూపించే వ్యక్తి రాజకీయాలకు ప్రభుత్వాలకు పాలకులకు అధికారులకు సంబంధం లేకుండా మనకంటూ ఒక వ్యక్తి ఉన్నాడు అంటే అతనే రాజు కంప్యూటర్ ఎడ్యుకేషన్ కు సంబంధించిన వ్యవస్థాపకుడు రాజు అనే చెప్పాలి. ఎందుకంటే ఏ సందర్భంలోనైనా ఎవరికైనా కష్టం వచ్చింది అని అంటే చాలు నేనున్నా కదా అని చెప్పేసి ఇంటికి పెద్ద కొడుకు వలె ధైర్యం చెబుతూ భవిష్యత్ తరాలకు ఎలా ముందుకు సాగాలో మార్గదర్శకంగా నిలిచే వ్యక్తి ఈ రాజు ఫలానా సమస్యలు ఉన్నాయి అంటే చాలు మనిషి మనుగడకు సమస్య లేనిది ఏంటో చూపించమని ప్రశ్నించి,అతన్ని వెన్ను తట్టి ఆ సమస్యకు పరిష్కార మార్గం ఏంటిదో ఒక దారి చూపే వ్యక్తి ఈ మహానుభావుడు. ఇలాంటి వ్యక్తి గురించి ఎంత చెప్పినా తక్కువే అలాంటిది ఈరోజు మన మధ్యలో లేడు అనేది చాలా బాధాకరమైన విషయం ఏది ఏమైనా ఇటువంటి గొప్ప వ్యక్తిని కోల్పోవడం అనేది మన మణుగూరు మండల ప్రజల దురదృష్టకరం. పుట్టిన వాడు మరణించక తప్పదు మరణించిన వారు జన్మించక తప్పదు అన్నట్లుగా ఈరోజు జరిగినటువంటి ఆయన మరణానికి తన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ రేపు జరగబోయే అంత్యక్రియలో ప్రతి ఒక్కరూ పాల్పంచుకోవాలని సన్నిహితులు కోరుకుంటున్నారు.

# గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలను ఖండించండి

## పేద పిల్లలకు పౌష్టికాహారం దూరం చేయకండి

## విద్యా పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

## ప్రభుత్వ విద్యను నిర్వీరాయం చేసే కుట్రను అర్థం చేసుకోవాలి

## హైద్రాబాద్ డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత

## వైరా మండల కార్యదర్శి బాణాల వెంకట్రావమ్మ






**వైరా మార్చి 23 తొలి వార్త :** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తిని చదువుకునే పేద విద్యార్థులను శోభనం పెళ్ళికొడుకుతో పోలుస్తూ గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలను ప్రజలందరూ ఖండించాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రహిత మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం ఐద్వా వైరా మండల కమిటీ ఆధ్వర్యంలో వైరా మండలం విప్పలమడక గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ఐద్వా విప్పలమడక గ్రామ అధ్యక్షురాలుగా సత్తెనపల్లి మాధవి కార్యదర్శిగా ముత్తమాల కుమారి ఉపాధ్యక్షురాలుగా మార్కాపురం కళావతి సహాయ కార్యదర్శిగా గరిడేపల్లి రామలక్ష్మి ముక్తమాల సంపూర్ణ, ముత్తమాల మాధవి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఇటీవల గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత బాణాల వెంకట్రావమా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కూలీ పనులు చేసుకుంటూ అర్ధాకులతో జీవించే పేద కుటుంబాల పిల్లలు చదువుకుంటున్నారని పేద విద్యార్థుల చదువుపై విషం చిమ్ముతున్న మనువాద భావజాలాన్ని గరికపాటి నరసింహారావు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బడిలో మధ్యాహ్న భోజనమే ముఖ్యమైనదని భోజనములో గుడ్డు ఎట్టారా గాడిద గుడ్డేట్టారా అన్నం తినేవాడికి కోడిగుడ్డు పెట్టడం ఏంది? చదివితే చదివించుకోవాలి? వెళ్లకపోతే వెళ్ళుమని గరికపాటి వ్యాఖ్యానించటం వెనుక వేద విద్యార్థులు చదువులు మానివేసి కులవృత్తులు చేసుకోవాలే మనువాద ఆలోచన ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. పిల్లలకు భోజనం పెట్టి పుస్తకాలు ఇచ్చి యూనిఫామ్ ఇచ్చి ఇన్ని ఇస్తే వాడు చదువుతాడా? శోభనం పెళ్ళికొడుకుల మంచం ఎక్కి కూర్చుంటాడా! పేద విద్యార్థులకు ఇన్ని సౌకర్యాల అంటూ గరికపాటి వ్యాఖలించడం వెనక ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి దళితులు గిరిజనులు మైనారిటీలు వెనుకబడ్డ వర్గాల పేద విద్యార్థులు చదువుకునే అవకాశము లేకుండా చేయాలని ప్రయత్నం దాగి ఉన్నది అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అర్ధ ఆకలితో జీవించే పేద విద్యార్థులు చదువుకుంటున్నారని నేడు పౌష్టిక ఆహారం లోపంతో ఎంతోమంది చిన్నారులు మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల ప్రయోజనాల కోసం పేద విద్యార్థులకు ప్రభుత్వం విద్యా పౌష్టిక ఆహారాన్ని దూరం చేసే ఆలోచనలు మానుకోవాలని ఇతువు పలికారు. దేశ భవిష్యత్ తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి విద్యా పోషిక ఆహార అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని గుర్తు చేశారు. గరికపాటి నరసింహారావు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి సుజాత రుద్రాక్షల ఉమా గరిడేపల్లి తులసమ్మ గరిడేపల్లి కావేరి గరిడేపల్లి భారతి గరిడేపల్లి రామలక్ష్మి గరిడేపల్లి మాధవి, గరిడేపల్లి అలివేలు గరిడేపల్లి ఝాన్సీ గరిడేపల్లి రాంబాయి గరిడేపల్లి నాగమణి గరిడేపల్లి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో అంబరాన్నంటిన 'రామక్రీడ' సంబరాలు

**నారపల్లి ఘట్‌కేసర్, మార్చి 23 (తొలివార్త ):**విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీస్తూ, వారిని శారీరకంగా, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఘట్‌కేసర్ మండలం నారపల్లిలోని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (ఎస్ఐటిఎస్) లో 'రామక్రీడ' క్రీడా మరియు సాంస్కృతిక వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. కళాశాల ప్రాంగణం విద్యార్థుల కేరింతలు, క్రీడాకారుల పోటీతత్వంతో పండుగ వాతావరణాన్ని తలపించింది. జ్యోతి ప్రజ్వలనతో వేడుకల శ్రీకారం ఈ కార్యక్రమానికి కళాశాల చైర్‌పర్సన్ జ్యోతి, వైస్ ప్రెసిడెంట్ రోహన్, మరియు ప్లేస్‌మెంట్ డైరెక్టర్ వెంకీ రాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన క్రీడా స్ఫూర్తిని అతిథులు అభినందించారు. క్రీడలు క్రమశిక్షణకు మూలస్తంభాలు ముఖ్య అతిథులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కీలక విషయాలను పంచుకున్నారు: సర్వతోముఖాభివృద్ధి : కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల వ్యక్తిత్వం మెరుగుపడుతుంది. నైపుణ్యాల పెంపు: క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, మరియు ముఖ్యంగా 'టీమ్ వర్క్' (జట్టు స్ఫూర్తి) పెరుగుతాయని వారు పేర్కొన్నారు. ఒత్తిడి తగ్గింపు: సాంకేతిక విద్యను అభ్యసించే క్రమంలో ఉండే ఒత్తిడిని అధిగమించడానికి క్రీడలు ఒక ఉత్తమ సాధనమని యాజమాన్యం ఆకాంక్షించింది. పోటీల హోరు.. ఉత్సాహపు జోరు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. జనార్దన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. ప్రవీణ్ పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో సాగాయి. ఫిజికల్ డైరెక్టర్ ఎస్. గోపాల్ నేతృత్వంలో పి.డి.ల బృందం (శ్రీకాంత్, వసంత్, నిరంజన్, మహేష్, శ్యామ్ సుందర్, సునీత) , హేచ్ వోడి గోపాల్,ఈ పోటీలను సమన్వయం చేస్తూ క్రీడలను విజయవంతంగా నిర్వహించారు.మైదానంలో విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుతూ పోటాపోటీగా తలపడ్డారు. ముఖ్యంగా కబడ్డీ, వాలీబాల్ పోటీలు ప్రేక్షకులను కట్టిపడేశాయి.అవుట్‌డోర్ గేమ్స్: మైదానంలో జరిగిన క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, కో-కో, త్రోబాల్, బాస్కెట్‌బాల్, మరియు ఫుట్‌బాల్ పోటీల్లో విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుతూ ఎంతో ఉత్సాహంగా తలపడ్డారు.ఇండోర్ గేమ్స్: మేధస్సుకు పదును పెట్టే చెస్ మరియు క్యారమ్స్ పోటీల్లో కూడా విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రతిభ కనబరిచారు. ముగింపు ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, అధ్యాపక బృందం మరియు









వేలాది మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని 'రామక్రీడ'ను జయప్రదం చేశారు. విద్యార్థుల క్రీడా స్ఫూర్తిని చూసి యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

# అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

## భగత్ సింగ్ కలలు కన్నా రైతు కార్మిక రాజ్యాన్ని స్థాపించాలి

## సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రదర్శన భగత్ సింగ్ విగ్రహానికి గల నివాళి






**ఖమ్మం మార్చి 23 తొలి వార్త :**అమెరికా సామ్రాజ్యవాదం అనుసరిస్తున్న యుద్ధా ఉన్మాదం ప్రపంచ దేశాలపై ఆర్థిక దాడులకు నిరసనగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. మార్చి 23 జాతీయ ఉద్యమ అమరవీరుల భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవ్ అమృతం పొంది 95 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపుమేరకు ఖమ్మంలో ఆర్డీవో కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మయూరి సెంటర్ మీదుగా ప్రదర్శన నిర్వహించి సంజీవరెడ్డి భవన్ ఎదురుగా ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పన్ను వెంకటేశ్వరరావు ఆవుల వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొల్లేటి నాగేశ్వరరావు రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై విక్రం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, బి కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2500 సంవత్సరాలు బ్రిటిష్ సామ్రాజ వాదానికి వలసగా మార్చుకున్న పాలకవర్గానికి వ్యతిరేకంగా భారతదేశ ప్రజలు జరిపిన పోరాటంలో భగత్ సింగ్ రాజ్గురు సుకుదేవ్ లాంటి జాతీయ ఉద్యమ వీరుల యొక్క అసమాన త్యాగాలు దేశ స్వాతంత్రం అని అన్నారు. అమెరికా ప్రజా స్వామ్యవాదం ప్రపంచ దేశాలలో ఆర్థికంగా తన గుప్పెట్లోకి తీసు కువచ్చేందుకు యుద్ధాలు చేస్తుందని అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని అన్నారు. స్వతంత్ర ఉద్యమ కాలం నుంచి భారతదేశం అలీన ఉద్యమాన్ని పాటిస్తూ సామ్రాజ వాదానికి వ్యతిరేకంగా నిలబడితే నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇరాన్ పై వెనిజులాపై జరిగిన దాడులను కూడా ఖండించ లేనటువంటి బలహీన స్థితికి చేరుతుందని అన్నారు. అమెరికా భారత్ వ్యవసాయ వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భారత వ్యవసాయ రంగాన్ని కాపాడుకునేందుకు రైతు వ్యవసాయ కూలీ సంఘాలు సమైక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధినేని కోటయ్య మలీదు నాగేశ్వరరావు షేక్ మేరా వాసిరెడ్డి ప్రసాద్, ఎర్ర శ్రీనివాసరావు షేక్ కాసిం ప్రతాపనేని వెంకటేశ్వరరావు వడ్లమూడి నాగేశ్వరరావు కనకపుడి మధు పాషా అప్పారావు వంకాయలపాటి వెంకటేశ్వరరావు పాపారావు గిరి మోహన్రావు చిలకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**యాదాద్రి భువనగిరి, మార్చ్ 23(తొలివార్త) జిల్లా ప్రతినిధి :**యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు తదితర అంశాల గురించి అడిగి తెలుసున్నారు. పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ బందోబస్తుతో పరీక్ష పేపర్లను జాగ్రత్తగా తీసుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

### స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు





**యాదాద్రి భువనగిరి, మార్చ్ 23(తొలి వార్త) జిల్లా ప్రతినిధి :**కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 52 అర్జీలను స్వీకరించారు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 39, డివిజనల్ పంచాయతీ 5 జిల్లా మేనేజర్ సివిల్ సప్లై, జిల్లా గ్రామీణ అభివృద్ధి, ఎంప్లాయిమెంట్, సివిల్ కోర్టు, లీగల్ సర్వీస్ అథారిటీ, జిల్లా మార్కెటింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్ వన్,ఈ ఈ పంచాయతీ రాజ్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జెడ్పీ సి.ఈ.ఓ శోభ రాణి,జిల్లా నాగిరెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పదోవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన

### తహాశీల్దార్ మణిధర్



**భద్రాద్రి జిల్లా మార్చి 23 (తొలి వార్త) :**అశ్వాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు, పరీక్షా కేంద్రాన్ని సోమవారం అశ్వాపురం తహశీల్దార్ మణిధర్ సందర్శించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో తహశీల్దార్, మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాసే విధంగా ఏర్పాట్లు చేయాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు, తలెత్తకుండా అసౌకర్యం కలగకుండా, పరీక్ష కేంద్రాలలో మంచినీటి సౌకర్యం, కల్పించాలని, పదవ తరగతి, పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరీక్షా కేంద్ర సూపర్డెంట్ రామారావు, జిపిఓ లక్ష్మణరావు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కట్టంవారిగూడెం క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్స్ లు పంపిణీ చేసిన

### సర్పంచ్ కుంజా జాను



**భద్రాద్రి జిల్లా మార్చి 23 (తొలి వార్త) :**అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న కొమరం భీమ్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న కట్టంవారిగూడెం క్రీడాకారుల క్రికెట్ జట్టు,కు సోమవారం నాడు తుర్రం వారిగూడెం సర్పంచ్ కుంజా జాను, క్రీడాకారులకు టీషర్ట్స్ లను పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ యువత బాగా క్రీడల్లో రాణించి మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధికి తాను ఎప్పటికీ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కట్టంవారి గూడెం క్రికెట్ జట్టు క్రీడాకారులు, సర్పంచ్ కుంజా జాను, కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రదర్శన ఇస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఈసంపల్లి కృష్ణ, గద్దల రామకృష్ణ, కల్లూరి నరసింహారావు,కరుణ్, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం,ప్రజాముఖి,

### మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మర్రి సంధ్య



**భద్రాద్రి జిల్లా మార్చి 23 (తొలి వార్త) :**అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీలో జరిగిన సర్పంచ్ సంధ్య ఆధ్వర్యంలో, సోమవారం నాడు, పాలకవర్గ సమావేశంలో గ్రామపంచాయతీలో ఉన్నటువ ంటి ప్రజలు నేరుగా గ్రామపంచాయతీ కార్యా లయానికి వచ్చి తమ సమస్యలను దరఖాస్తుల ద్వారా తెలియపరిచే విధంగా, ఈ కార్యక్రమా ని,కి శ్రీకారం చుట్టారు. ప్రతి సోమవారం గ్రామ ప్రజల సమస్యలపై జరుగునున్న కార్యక్రమానికి, ప్రజాముఖి అని పేరు నామకరణం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య, మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి పదంలో ఉంచడమే నా లక్ష్యం అని ఆమె తెలిపారు. గ్రామంలో ఉన్నటువంటి ప్రజల సమస్యలను గ్రామపంచాయతీలో తిరుగుతూ స్వయంగా, తాను పర్యేక్షిస్తానని, ఒకవేళ నా దృష్టికి రాని సమస్యలు ఏవైనా ఉంటే ప్రతి సోమవారం నాడు, ప్రజాముఖి కార్యక్రమానికి, గ్రామ ప్రజలు నేరుగా గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి వారి యొక్క దరఖాస్తులు ఇవ్వాలని. సర్పంచ్ తెలిపారు, ఈ సదా అవకాశాన్ని వినియోగించుకుని గ్రామంలోని ప్రజలు వారి యొక్క సమస్యలను తెలపాలని ఆమె కోరారు. గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని గ్రామ ప్రజలంతా సహకరించాలని, సర్పంచ్ సంధ్య విలేకరులతో అన్నారు.

## నేటి తరానికి స్ఫూర్తిని అందించిన నిజమైన దేశభక్తుడు భగత్ సింగ్

### సిపిఐ(ఎం )వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం



**వైరా మార్చి 23 తొలి వార్త :** నేటి తరానికి స్ఫూర్తిని అందించిన నిజమైన దేశభక్తులు భగత్ సింగ్ అని సిపిఐ ఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం అన్నారు. సోమవారం భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా సిపిఐఎం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోడేపూడి భవన్ లో జరిగిన కార్యక్రమంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భూక్య వీరభద్రం మాట్లాడుతూ నాటి భారత స్వతంత్ర ఉద్యమంలో ఆనాటి బ్రిటీ సామ్రాజ్యాన్ని గడగడలాడించి బ్రిటీష్ పార్లమెంటులో బాంబు వేసి భారత స్వాతంత్రం కోసం నవ ఇవ్వాల వయసులో ఉరితాడుకు పెరవేసుకుపోయిన భగత్ సింగ్ జీవితం తరతరాలకు ఆదర్శం అని అన్నారు. ప్రపంచ సంపద ఆయిల్ పై ఆధిపత్యం అక్రమ సంపాదన కోసం ప్రపంచ దేశాలను అంటిపెట్టుకొని ఆధిపత్యాన్ని చలాయించాలని అమెరికా యుద్ధాలు చేస్తుందని విమర్శించారు. అయినా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ నోరు విప్పకపోవడం దుర్మార్గం అని అన్నారు. దీనిని భారత ప్రజలు యువకులు, విద్యార్థులు మహిళలు అర్థం చేసుకొని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాన్ని తీవ్రంగా ఖండించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ పట్టణ నాయకులు కొంగర సుధాకర్ షేక్ నాగుల్ పాషా హరి వెంకటేశ్వరరావు కామినేని రవి మల్లంపాటి రామారావు పానుగంటి రాంబాబు ఎనమద్ది రామకృష్ణ మాలపాటి మల్లికార్జున రావు బెజవాడ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ రైతు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**మండల పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్**




**యాదాద్రి భువనగిరి, మార్చి 23(తొలి వార్త) జిల్లా ప్రతినిధి :**గుండాల మండలంలో ఉన్న రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్నీ. పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు,గుండాల మండలంలో నూనెగూడెం గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు,కార్యక్రమంలో భాగంగా సుమారు 147 పశువులకు టీకాలు వేయడం జరిగింది అని తెలిపారు కార్యక్రమంలో గ్రామా ఉప సర్పంచ్ అండెం ప్రశాంత్ మద్దెపురం పరశురాములు వి ఏ రాజ గోపాలమిత్రలు గోవింద్ కృష్ణ నరేష్ శ్రీను  సోమ శేఖర్ మరియు రైతులు పాల్గొన్నారు.

# "ఒకే ఊరు...... ఒకే స్మశాన వాటిక"

**జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు**



**యాదాద్రి భువనగిరి, మార్చి 23(తొలి వార్త )జిల్లా ప్రతినిధి :**భువనగిరి మండలం అనంతరం గ్రామంలోగతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊర్లో నాలుగు స్మశాన వాటికలు నిర్మించినప్పటికీ పంజరి సామాజిక వర్గం మరియు ఇతర అగ్రకులస్థులు హిందూ స్మశాన వాటికలను ఉపయోగించుకోవడం లేదు. "ఒకే ఊరు – ఒకే స్మశాన వాటిక" అనే విధంగా చర్యలు తీసుకోగలరు. అనంతారం గ్రామం ఊర్లో ప్రభుత్వానికి సంబంధించినటువంటి మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర హాస్టల్ని ఆనుకుని పక్కనే స్థానికంగా మేము నివసిస్తున్నాము. మాకు పది అడుగుల దూరంలో పంజరి సామాజిక వర్గానికి సంబంధించినటువంటి స్మశాన వాటిక ఉన్నది. గతంలో ఇక్కడ ఎలాంటి ఇండ్లు నిర్మితం కాలేదు కానీ ఇప్పుడు 100, 150 ఇండ్లు ఉన్నాయి.గతంలో పంజరి సామాజిక వర్గానికి చెందిన వారు మరణిస్తే ఇక్కడే ఖననం చేస్తుంటే వద్దని మా వార్డు వాళ్ళం అందరం చెప్పియున్నాము. అయినా వారు పట్టించుకోవడం లేదు. ఇప్పుడు ఒక వారం రోజుల ముందు వాళ్ళ వర్గానికి చెందిన శవాన్ని ఖననం చేసియున్నారు. అప్పుడు కూడా అడ్డు చెప్పాము, వాట్సాప్ గ్రూప్లో కూడా పెట్టియున్నాము.శవాన్ని ఖననం చేసేటప్పుడు విపరీతంగా టైర్లు వేసి కాల్చడం వల్ల కట్టెల నుండి వచ్చే పొగ హాస్టల్లోకి, మా ఇండ్లలోకి వస్తుంది. మా ఇళ్లలో చిన్న చిన్న పిల్లలు, వాళ్ళతో పాటు మహిళలు మరియు హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు.ఊర్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో నాలుగు స్మశాన వాటికలు నిర్మించినప్పటికీ కొన్ని కులాలు మాత్రమే ఉపయోగించుకుంటున్నారు. చాలా సార్లు మేము విన్నవించుకున్నా ఎటువంటి పరిష్కారం మాకు దొరకలేదు. ఏమైనా అంటే "ఇది మా స్వంత స్థలం, మా తాతలు దానం చేసినటువంటి భూమి, మీరు ఏమి చేసుకుంటారో చేసుకోండి" అనే ధోరణిలో వాళ్లు మాట్లాడుతున్నారు.ఈ విషయంపై గతంలో ఎమ్మార్వోకి కూడా విన్నవించాము. స్థానికంగా నివసించే వ్యక్తి ఏర్పాటు చేస్తే ఆ వ్యక్తి యొక్క ఫోన్ నెంబర్ ఆ యొక్క పంజరి సామాజిక వర్గానికి ఎవరో ఇచ్చియున్నారు. అందుకే ఆ యొక్క వ్యక్తిని బెదిరింపులకు గురి చేస్తున్నారు. దయచేసి దీనిపై చర్యలు తీసుకుని మా ఊరు ప్రజలకు ముఖ్యంగా స్మశాన వాటిక ఆనుకుని ఉన్న మాకు న్యాయం చేయగలరాని కోరుతున్నాం ఇందులో కొత్తపల్లి బాలకిషన్  సామల భాను చందర్ బండిరాల మహేందర్ పండుగ వినయ్ కుమార్ కాలనీ ప్రజలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ రాణించాలి

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ.**

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,**



**మార్చి 23,తొలి వార్త ప్రతి నిధి :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ కార్తికేయ గ్రౌండ్స్ లో వడ్డెర సంఘం వారి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడా పోటీల్లో రాణించాలని, గెలుపు కంటే క్రీడా స్ఫూర్తి, జట్టు కృషి, క్రమశిక్షణలే ఎక్కువ విలువైనవని తెలిపారు. తమ నైపుణ్యాలలో ప్రదర్శించడానికి శాశ్వత స్నేహబంధాలను పెంపొందించుకోవడానికి లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని జట్లుకు విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ టోర్నమెంటు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మున్సిపల్ బీఆర్ఎస్ యువ నాయకులు,గద్దె గణేష్, కుమార్ యాదవ్, అరికేల సురేష్ ముదిరాజ్ మరియు బౌరంపేట బీఆర్ఎస్ యువ నాయకులు కుమ్మరి మల్లేష్, వి.తిరుపతి, రాజు, బాల్రాజ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో

**షాహిద్ భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా**

**మతోన్మాదానికి సామ్రాజ్యవాదానికి యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ర్యాలీ**




**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, మార్చి 23,తొలి వార్త ప్రతి నిధి :** భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా సిఐటియు అబ్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి సాగర్ హోటల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పసుల అంజయ్ మాట్లాడుతూమార్చి 23 షహీద్ భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖదేవ్ లు తమ ప్రాణాలను దేశం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా తృణ ప్రాయంగా అర్పించిన రోజుఅంతరాలు, వివక్షతలు ,శ్రమ దోపిడీ లేని సమ సమాజం కావాలని పోరాడి ఒరికొయ్యలకు ఊయల లూగిన విప్లవ వీర కిశోరాలు ,నిజమైన దేశభక్తులు భగత్ సింగ్, రాజ్ గురు , సుఖదేవ్ లు మనకు దూరమైన రోజు. మతం అనేది మనిషి బలహీనతకు సంకేతం అని, మనుషులను విడదీసే వ్యవస్థను భగత్ సింగ్ తీవ్రంగా వ్యతిరేకించారనీనిజమైన స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలకులు వెళ్ళిపోవడం కాదు, సామాన్యులు కార్మికులు, రైతులు. ప్రతి ఒక్కరూ దోపిడీ రహిత సమాజంలో జీవించడమే భగత్ సింగ్ ఆశయమనివారి ఆశయాల కొనసాగింపులో ప్రజలను దోపిడీ చేస్తున్న. కార్పొరేట్ శక్తులకు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడడమే భగత్ సింగ్ సుఖదేవ్ రాజ్ గురువులకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దేవదానం గోపి తిమ్మప్ప ఆంజనేయులు దుర్గా నాయక్ మల్లారెడ్డి సాధులు. తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురి ఆహ్వాన పత్రికలు

**మరియు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను**

**స్వీకరించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్.**



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, మార్చి 23,తొలి వార్త ప్రతి నిధి :**కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ నివాసం ( షాపూర్ నగర్) లో వివిధ సమస్యలపై పలు కాలినీల నుండి మరియు వివిధ బస్తీలను నెలకొన్నటువంటి మౌలిక సమస్యలు ( అంతర్గత రోడ్లు మరియు డ్రైనేజీ, మంచినీటి సరఫరా వంటి ) సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలను అందజేశారు.పై సమస్యలపై మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్. ప్రభుత్వ అధికారులతో తక్షణమే మాట్లాడు కొన్నింటిని త్వరితగతిన పరిష్కరించారు మరికొన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని కాలినివాసులు మరియు బస్తి వాసులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు వివిధ బస్తల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో అమెరికా యుధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

**పి.వై.ఎల్.-పి.డి.ఎస్.యూ**



**యాదాద్రి భువనగిరి, మార్చి 23(తొలి వార్త) జిల్లా ప్రతినిధి :**బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి 23 ఏళ్ల వయసులోనే తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్ రాజగురు సుఖదేవుల 95 వ వర్ధంతి సందర్భంగా పరాయి దేశాల మీద ఆధిపత్యం చెలాయించాలని చూస్తున్న అమెరికా దురాక్రమణాలకి యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడదామని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిద్దేశ్వర్, శ్రీకాంత్ లు అన్నారు.భగత్ సింగ్ 95వ వర్ధంతి ఆలేరులోని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్, సిద్దేశ్వర్, శ్రీకాంత్ లు మాట్లాడుతూ భారతదేశాన్ని 200 సంవత్సరాలు పాలించిన బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 23 ఏళ్ల వయసులోనే పోరాడి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన ఆ మహావీరుల స్ఫూర్తితో ఇవాళ ప్రపంచ దేశాలపై యుద్ధాల పేరుతో తమ దురాక్రమణాలను కొనసాగిస్తున్న అమెరికా సామ్రాజవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని, ఆనాడు భగత్ సింగ్ స్వతంత్రం అంటే పాలకులు మారడం కాదని పరిపాలన విధానం మారాలని చెప్పారని తెల్లవాడు పోయి నల్లవాడు రావడం స్వతంత్రం కాదని, బానిస బ్రతుకులు పోవాలని, ప్రతి మనిషికి స్వేచ్ఛ కావాలని అదే నిజమైన స్వతంత్రం అని, ఇవాళ అమెరికా ఇరాన్ పై చేస్తున్న యుద్ధం కేవలం తమ అధిపత్యాన్ని చలాయించడానికి మాత్రమే అని, ఇజ్రాయిల్ తో కలిసి ఒక దేశ అధ్యక్షుడు చంపడం ఆ దేశం పై విచ్చలవిడిగా బాంబు దాడులు చేయడం, ఇది శాంతికి వ్యతిరేకమని ప్రతి దేశానికి తమ సార్వభౌమాధికారం ఉంటుందని, దాన్ని కాదనే హక్కు ఎవరికీ లేదని, ఇవాళ దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ అమెరికాకి తొత్తుగా మారి ట్రంపు చెప్పిన ప్రతిదానికి వత్తాసు పలుకుతున్నారని, మిత్ర దేశమైన ఇరాన్ ని కాదని, ఇజ్రాయిల్ కి మద్దతు పలకడం ఇరాన్ నుంచి రావాల్సిన ఆయిల్ సంపదలు రాకుండా ఆగిపోవడం, దేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరల కొరతకు కారణమైందని, ఈ కారణంతో గ్యాస్ ధరలను పెంచి సామాన్యులపై అధిక భారం మోపారని, వీటన్నిటికీ కారణం అమెరికా యుద్ధం మాత్రమే అని, ట్రంప్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. దేశం కోసం పోరాడి ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజగురు సుగదేవుల వర్ధంతి సభలను మార్చి 23 నుండి 30 వరకు వాడవాడల జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ. జిల్లా అధ్యక్షులు ఆర్.ఉదయ్, పి.వై. ఎల్. జిల్లా సహాయ కార్యదర్శి ఎలగందుల సిద్దులు,కుమారస్వామి, శికిలం వెంకటేష్, ఆకుల కృష్ణ, తమ్మడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1 నుంచి నయా ట్రాఫిక్ రూల్స్




**యాదాద్రి భువనగిరి, మార్చి23 (తొలి వార్త) జిల్లాప్రతినిధి :**హైదరాబాద్ వాహన యాజమానుల్లారా మీ వాహనంపై ట్రాఫిక్ చలాన్లు పెండింగ్ లో ఉన్నాయా? తర్వాత కట్టుకోవచ్చులే అని లైట్ తీసుకుంటున్నారా? ప్రభుత్వం ఎప్పుడైనా డిస్కౌంట్ ఆఫర్లు ప్రకటిం చినప్పుడు చూద్దాంలే అనుకుంటున్నారా?అయితే మీరు భారీ చిక్కుల్లో పడబోతున్నారు. ఏప్రిల్ 1, 2026 నుంచి ట్రాఫిక్ నిబంధనలు అస్స లు ఊహించని విధంగా కఠినం కాబోతున్నాయి. ఇకపై చలాన్లు కట్టకుండా తప్పించుకోవడం కుదరదు సరికదా.. మీ డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ కూడా రద్దయ్యే ప్రమాదం ఉంది. తెలంగాణ వ్యాప్తం గా ఈ కొత్త రూల్స్ను పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న నయా రూల్స్ కేంద్ర మోటార్ వెహికల్ నిబంధనలకు అనుగుణం గా తెలంగాణ ప్రభుత్వం ట్రాఫిక్ నిబంధనలను భారీగా సవరించింది. కొత్త రూల్స్ ప్రకారం, ఒక వాహనంపై ఏడాదికి 5 కంటే ఎక్కువ చలాన్లు ఉండి, వాటిని నిర్ణీత సమయంలోపు చెల్లించక పోతే.. ఆ వాహన యజ మాని డ్రైవింగ్ లైసెన్స్తో పాటు వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కూడా ఫ్రీజ్ చేయబడుతుంది. అంటే, చట్టపరంగా ఆ వాహనం రోడ్డుపై తిరగడానికి అనర్హ మైనదిగా పరిగణించబడు తుంది. ఒకవేళ లైసెన్స్ ఫ్రీజ్ అయిన తర్వాత కూడా వాహనాన్ని రోడ్డుపైకి తీస్తే, పోలీసులు దానిని వెంటనే సీజ్ చేస్తారు.ఇకపై చలాన్ పడిన తర్వాత దానిని చెల్లించడానికి గరిష్టంగా 45 రోజుల సమయం మాత్రమే ఉంటుంది. ఈ గడువు ముగిసినా ఫైన్ పే చేయని పక్షంలో, ఆ వాహనంపై అధికారులు చర్యలు ప్రారంభిస్తారు. వాహనాన్ని రోడ్డు మీద నడపకపోయినా, ఇంట్లో పెట్టుకున్నా సరే.. డేటాబేస్లో అది బ్లాక్ లిస్ట్లోకి వెళ్ళిపోతుంది. దీనివల్ల భవిష్యత్తులో వాహనాన్ని అమ్మాలన్నా లేదా ఇన్సూరెన్స్ రీన్యూవల్ చేయాలన్నా సాధ్యపడదు. ప్రభుత్వం గతంలో ఇచ్చినట్లుగా చలాన్లపై భారీ డిస్కౌంట్లు ఇచ్చే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు.తప్పుడు చలాన్లు పడితే ఏం చేయాలికొన్నిసార్లు టెక్నికల్ సమస్యల వల్ల లేదా కెమెరా తప్పుగా రీడ్ చేయడం వల్ల ఒకరి చలాన్ మరొకరికి పడుతుంటుంది. ఇలాంటి తప్పులను సరిదిద్దడానికి ప్రభుత్వం గ్రీవెన్స్ రెడ్రెసల్ అథారిటీని ఏర్పాటు చేయబోతోంది. చలాన్ పడిన వెంటనే మీ అభ్యంతరాలను ఇక్కడ వ్యక్తం చేయవచ్చు. ఒకవేళ అది నిజంగానే పొరపాటు అని తేలితే, నిర్ణీత సమయంలోపు ఆ చలాన్ను రద్దు చేస్తారు. దీని కోసం ప్రభుత్వం త్వరలోనే ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయనుంది.నెలకు ఒకసారి ఆన్లైన్ చెక్ చేసుకోండి!వాహనదారులు ఇకపై చాలా జాగ్రత్తగా ఉండాలి. ట్రాఫిక్ పోలీసులు నేరుగా ఆపకపోయినా, సీసీ కెమెరాల ద్వారా చలాన్లు ఆటోమేటిక్గా జనరేట్ అవుతున్నాయి. కాబట్టి, మీకు మెసేజ్ రాకపోయినా సరే.. కనీసం నెలకోసారి ఆన్లైన్లో మీ వెహికల్ నంబర్తో చలాన్లు ఏమైనా ఉన్నాయేమో చెక్ చేసుకోవడం మంచిది. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, సిగ్నల్ జంప్ చేయకపోవడం వంటి ప్రాథమిక నియమాలు పాటిస్తే.. ఈ కఠిన నిబంధనల నుంచి తప్పించుకోవచ్చు. లేదంటే మాత్రం మీ వాహనం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కడం ఖాయం.

## అన్యాయాన్ని ఎదిరించడమే భగత్ సింగ్ కు ఇచ్చే నివాళి

**సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,మార్చి 23,తొలి వార్త ప్రతి నిధి :** భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా నేడు సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ మరియు భగత్ సింగ్ మార్గ్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేష్ మాట్లాడుతూ నేటి యువత కుల, మత రాజకీయాలను ప్రోత్సహించకుండా భగత్ సింగ్ ఆశించిన సమసమాజ నిర్మాణం కోసం యువత నడుం బిగించాలని, సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ఉంటే ప్రజల్లో చైతన్యం వచ్చి ప్రజల హక్కులను కాపాడబడతాయని అప్పుడే భగత్సింగ్,రాజ్ గురు మరియు సుఖ్ దేవ్ లు కోరుకున్నటువంటి సమ సమాజం నిర్మాణం అవుతుందని అదే మనం ఆ వీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ దేశం నుండి తెల్లదొరలు పోయి నల్ల దొరలు రావడమే లక్ష్యం కాకూడదని ఈ దేశంలో ఉన్నటువంటి సహజ సంపదలన్నీ ప్రజలకే చెందాలని ఎవరు కూడా దోపిడీకి గురి కావద్దని అందరూ సమానత్వంతో బతకాలని కోరుకొని ఆరోజు భగత్ సింగ్ ఈ దేశం కు స్వాతంత్రం కోసం నూనుగు మీసాల వయసులోనే ఉరితాడును ముద్దాడిన గొప్ప విప్లవకారుడు అని అన్నారు. అలాంటిది నేడు ఎటువంటి త్యాగాలు చేయకుండా బ్రిటిష్ వారి కోసం ప్రజలను ఉద్యోగాల్లోకి చేరాలని పిలుపులించినటువంటి, మత సంస్థలను స్థాపించినటువంటి సావర్కర్ లాంటి వారి ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ దేశ యువతలో స్ఫూర్తినిచ్చినటువంటి కొమరం భీమ్, ఛత్రపతి శివాజీ, అశ్వకుల్లా ఖాన్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ లాంటి వీరుల చరిత్రలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై మేధావులపై ఉపాధ్యాయులపై ఉందని అందుకు సిద్ధం కావాలని అన్నారు లేకపోతే ప్రజలు మూఢత్వంలో మునిగి ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయి మరోసారి బానిసలుగా మారే ప్రమాదం ఉన్నదని కావున విప్లవ వీరుల చరిత్రను ప్రజలకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి అధ్యక్షత వహించగా సహాయ కార్యదర్శి హరినాథ్ రావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు శాఖ కార్యదర్శిలు సహదేవరెడ్డి, నరసింహారెడ్డి, రవి యువజన సంఘం నాయకులు మజ్జి గౌరీ, మారెప్ప, సోమయ్య, సామెల్, ఆశప్ప ఇమామ్, బాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రెస్ క్లబ్బ..? ప్రయివేటు క్లబ్బ..?

**అక్రమ వసూళ్ళ - లెక్కల పై అనుమానాలు**

**తాళాలు కొద్దిమందికే ఇతర జర్నలిస్టుకు ప్రవేశం నిరాకరణ**

**కలెక్టర్ తక్షణ విచారణ చేయాలి**

**టిడబ్ల్యూజేఎఫ్( హెచ్ 28 43) డిమాండ్**



**ఖమ్మం మార్చి 23 తొలి వార్త :**ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న వ్యవహారాలు తీవ్ర వివాదాస్పదంగా మారా యి. జర్నలిస్టుల ఉమ్మడి వేదిక ఉండాల్సిన ప్రెస్ క్లబ్ ను కొందరు వ్యక్తులు తమ ఆధీనంలోకి తీసుకొని ప్రవేట్ క్లబ్బుల నడుపుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ 28 43 ) జిల్లా కమిటీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు టి సంతోష్ చక్రవర్తి ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ లు లోకల్ బాడీ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సభ్యతాల పేరుతో రూ 1000 నుంచి రూ 3000 వరకు ఎటువంటి నిబంధనలు రసీదులు లేకుండా అక్రమంగా వసూలు చేస్తున్నారని నేతలు ఆరోపించారు. ఈ నిధులపై ఎటువంటి లెక్కలు ఖాతాలు వెల్లడించకపోవడం అనుమానస్పదమని పేర్కొన్నారు. ఎప్పటి వరకు క్లబ్ నిధులపై ఆడిట్ నిర్వహించలేదని లెక్కలు అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని విమర్శించారు. ప్రెస్ క్లబ్ తాళాలు కూడా కొద్దిమంది వ్యక్తుల వద్దే ఉండటం ఇతర జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరించడం వాట్సప్ గ్రూపుల్లో ఇతర యూనియన్ ప్రతిరిధులకు అడ్మిన్ హక్కులు ఇవ్వకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని టిడబ్ల్యూజేఎఫ్ నేతలు తెలిపారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులను అడ్డుకోవడం బెదిరించడం వంటి ఘటనలు చోటు చేసుకోవడం ప్రెస్ స్వేచ్ఛపై నేరుగా దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణం జోక్యం చేసుకొని ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమ అవసలపై ఆడిట్ నిర్వహించి లెక్కలు వైర్గతం చేయాలని అర్హులైన జర్నలిస్టులందరికీ సమాన హక్కులు కల్పించాలని (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ఎఫ్ 28 43) నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అర్వపల్లి నాగేష్, నగర అధ్యక్షులు గెంటేల కుమార్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆంతోటి శ్రీనివాస్, నాగ కృష్ణ శ్రీధర్ వెలికొండ వెంకట్ రవి మొగిలి నాగేశ్వరరావు ఎం ఎస్ చిన్న మామిడాల వీరబాబు తానంగి బిక్షం పాగా యోనా తిరుపతి కొండలరావు పి శ్రీను భాగ్యరాజు నీ రుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు .

## హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి

**హెల్మెట్ ధరించని వాహనదారులకు కౌన్సిలింగ్**

**యాదగిరిగుట్ట ట్రాఫిక్ సిఐ ఎలగొండ కృష్ణ**



**యాదాద్రి భువనగిరి, మార్చి 23(తొలి వార్త) జిల్లా ప్రతినిధి :** జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా యాదగిరిగుట్ట ట్రాఫిక్ పిఎస్ పరిధిలో వంగపల్లి, పెద్ద కందుకూరు, ఆలేరు, మోటకొండూరు పరిధిలో హెల్మెట్ లేకుండాచీఎ163 హైవే ఎక్కే వాహనాలకు స్పెషల్ గా కౌన్సిలింగ్ చేయించి, అవసరమైన వాళ్లకి హెల్మెట్ కొనిపించి, హెల్మెట్ ధరించని వాళ్లకు ఫైన్లు విధించడం జరిగింది. వరంగల్ హైవే మీద టూ వీలర్స్ వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ స్ ధరించాలని లేనియెడల ఇకమీదట కచ్చితంగా ఫైన్లు విధించడం జరుగుతుందని స్థానిక యాదగిరిగుట్ట ట్రాఫిక్ సిఐ ఎలగొండ కృష్ణ తెలిపినారు. ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల తలకు గాయాల తీవ్రత తగ్గుతుందని హాస్పటల్లో అయ్యే బిల్లు కూడా తగ్గుతుందని తెలిపినారు. ఈరోజు యాదగిరిగుట్ట ట్రాఫిక్ పిఎస్ పరిధిలో 36 హెల్మెట్లు కొనిపించడం,అదేవిధంగా హెల్మెట్ ధరించని వాహనదారులకు 44 ఫైన్స్ విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్, ఆర్ఎస్ఐ రాజు, కానిస్టేబుళ్లు కోటి సురేష్ నితిన్ సైదులు మిగతా సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ప్రపంచ నీటి పొదుపు దినోత్సవ సందర్భంగా

**జిల్లా పరిషత్ హై స్కూల్ సూరారం కాలనీలో విద్యార్థులకు**

**వ్యాసరచన పోటీలు డ్రాయింగ్ వేయించడం జరిగింది.**

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,**



**మార్చి 23,తొలి వార్త ప్రతి నిధి :**ప్రపంచ నీటి పొదుపు దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ సూరారం కాలనీలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు డ్రాయింగ్ వేయించడం జరిగింది. అట్టి వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సామాజికవేత్త పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ వర్షపు నీరే జీవనాధారం కాపాడుకుంట మన ధర్మం అని ఈరోజు ఎక్కడ చూసినా కాంక్రీట్ జంగల్ అయిందని నీళ్లు భూమిలోకి పోయే పరిస్థితి లేదని కావున నీటిని పొదుపుగా వాడడం మన బాధ్యతని వర్షాపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి పంపినప్పుడే వర్షము నీరు మనకు లభిస్తుందని లేనిచో 600 అడుగుల వేసిన 6 చుక్కల నీరు రాదని,రక్తం దొరుకుతుందేమో గాని మనకు నీరు దొరకని పరిస్థితి ఏర్పడుతుంది అని భయమేస్తుందని కావున ప్రతి విద్యార్థి నీటిని పొదుపుగా వాడే విధంగా మనం అవలంబించుకోవాలని ఈ సందర్భంగా తెలియపరచారు మనము ఒక కేజీ, బియ్యం రైసు పండించాలంటే 250 లీటర్లు నీళ్లు అవసరం, ఇంట్లో ఫంక్షన్ ఉన్నప్పుడు చిన్నపాటి గ్లాసులు వాడాలని పెద్ద గ్లాసులు వాడవద్దని బట్టలు ఉతికిన నీటిని మనం బాత్రూంలో వాడాలని ఈ యొక్క కార్యక్రమంలో హెడ్మాస్టర్ పుణ్యవతి మేడం మాట్లాడు తు, ప్రతి వద్యార్థి, భోజనం తరువాత, ఒకగ్లాస్ లో నీరు తీస్కొని, మొక్కలు యున్నచోట, చేతులు కడుకోవాలి అన్నారు,ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ నాగరాజు మహేష్ బాబు ఝాన్సీ మేడం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాలెపు ఉమా మృతి నివాళులర్పించిన సిపిఎం నాయకులు



**కొణిజర్ల మార్చి 23 తొలి వార్త :**తనికెళ్ల గ్రామ యూసా అనంతరామయ్య నగర్ కాలనీకి చెందిన సిపిఎం పార్టీ నాయకురాలు బైరు మంగమ్మ పెద్ద కుమార్తె పాలెపు ఉమా అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆమె భౌతిక కాయానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ మెరుగు రమణ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ పాలెపు ఉమా అతి చిన్న వయసులోనే మరణించడం చాలా బాధాకరమైన విషయమని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో పార్టీ మండల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు కూచిపూడి అప్పారావు, తనికెళ్ల గ్రామ పార్టీ కార్యదర్శి యాస వెంకటేశ్వర్లు యాస తిలక్ అర్వపల్లి రంగారావు తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
మంగళవారం 24 - 03 - 2026

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి జిల్లా మార్చి 23 (తొలి వార్త) :**ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు.జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని లిదరఖాస్తులులిఇల్లందు మండలం తిలక్‌నగర్ గ్రామపంచాయతీకి చెందిన ఎట్టి కౌసల్య గత 20 సంవత్సరాలుగా రొంపేడు గ్రామ పరిధిలోని సర్వే నెం. 588/15/2లో ఉన్న 5 ఎకరాలు 07 గుంటల వారసత్వ వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం ప్రకారం పాస్‌బుక్ కోసం రెండు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, తన పేరు రెవెన్యూ రికార్డులో నమోదు కాలేదని, ఎలాంటి ఉత్తర్వులు అందలేదని పేర్కొంటూ పాస్‌బుక్ మంజూరు చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్, తగు చర్యల కోసం ధరణి ఆపరేటర్‌కు ఎండార్స్ చేశారు.దుమ్ముగూడెం మండలం బండారుగూడెం గ్రామానికి చెందిన కాటిబోయిన సూర్యకుమారి తమ కుటుంబం నిరుపేదదని, తమ కుమార్తె ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించినప్పటికీ, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయడంలో అవగాహన లోపంతో అవకాశం కోల్పోయినట్లు తెలిపారు. తమ కుమార్తెకు సైనిక్ స్కూల్‌లో ప్రవేశం కల్పించాలని కోరగా, దరఖాస్తును పరిశీలించి తగు చర్యల కోసం సంబంధిత డి-సెక్షన్‌కు ఎండార్స్ చేశారు.ఇల్లందు మండలం రొంపేడు గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి (ఎం.ఏ., బి.ఎడ్) పూర్తి చేసినప్పటికీ ఉద్యోగం లభించలేదని, తగిన ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.గుండాల మండలం కాచనపల్లి గ్రామానికి చెందిన ఏడుగురు రైతులు బోరు మరియు విద్యుత్ సౌకర్యం కల్పించాలని దరఖాస్తు చేయగా, దానిని పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఐటీడీఏ పీవోకు ఎండార్స్ చేశారు.మణుగూరు మండలం కొత్త మల్లేపల్లి గ్రామానికి చెందిన మామిడి నాగేశ్వరరావు సింగరేణి ఓపెన్‌కాస్ట్ సేకరణలో ఇల్లు కోల్పోయినట్లు తెలిపారు. ల్యాండ్ లూజర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఎస్.ఈ. ఎస్ ఈ ఎస్, నెంబర్ తప్పుగా నమోదైనట్లు పేర్కొంటూ దానిని సరిచేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్, తగు చర్యల కోసం భద్రాచలం సబ్ కలెక్టర్‌కు ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులతో రైతులు అధిక దిగుబడులు సాధించాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి జిల్లా మార్చి 23 (తొలి వార్త) :**జిల్లా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి పంటల దిగుబడులను గణనీయంగా పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. సోమవారం రామవరం కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళా మరియు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంట వ్యాధి నివారణకు సంబంధించి నిర్వహిస్తున్న జాతీయ ఉచిత టీకాల కార్యక్రమంపై అవగాహన కల్పించే గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జెండా ఊపి టీకాల కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.కిసాన్ మేళా సందర్భంగా వ్యవసాయం, కృషి విజ్ఞాన కేంద్రం, పశుసంవర్ధక రంగాలకు సంబంధించిన వివిధ స్టాళ్లను కలెక్టర్ ప్రారంభించి సమగ్రంగా పరిశీలించారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పద్ధతులు, నాణ్యమైన విత్తనాల వినియోగం, పంటల నిర్వహణ విధానాలు, వ్యవసాయ యంత్రాల వినియోగం, పంట రక్షణ చర్యలు, నీటి సంరక్షణ పద్ధతులపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులు, అకాల వర్షాలు, వడగళ్ల వానలు వంటి సవాళ్లను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ మరియు ఆధునిక పద్ధతులను అనుసరించడం అత్యవసరమని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక మార్పులను రైతులు స్వీకరించి, ఆధునిక విధానాల ద్వారా ఖర్చులను తగ్గిస్తూ దిగుబడులను పెంచుకోవచ్చని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శిక్షణలు, శాస్త్రవేత్తల సలహాలు, ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పంట మార్పిడి విధానాలను అమలు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు పంటల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సంప్రదాయ వ్యవసాయంతో పాటు వాణిజ్య పంటల సాగు, మిశ్రమ పంటల విధానం, పశుసంవర్ధక రంగాన్ని అనుసంధానం చేసుకోవడం ద్వారా రైతుల ఆదాయం పెంపొందించుకోవచ్చని వివరించారు.ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కిసాన్ మేళా నిర్వహించబడిందని, రైతులకు ఒకే వేదికపై ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ మేళా ద్వారా రైతులు కొత్త పద్ధతులను నేర్చుకుని వాటిని తమ పొలాల్లో అమలు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురం లలిత, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, త్రీ ఇంక్లైన్ సర్పంచ్ ఈసం ప్రవల్లిక, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ భరత్, ఆత్మ చైర్మన్లు వీరభద్ర రావు, బుచ్చిబాబు, బోడా మంగీలాల్, శాస్త్రవేత్తలు, తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన


### జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి జిల్లా మార్చి 23 (తొలి వార్త) :**కొత్తగూడెం పట్టణంలో సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న పలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ హై స్కూల్, సెయింట్ మేరీస్ హై స్కూల్, బాబు క్యాంపు పీఎం శ్రీ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణపై సమగ్రంగా పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా జరుగుతున్నాయా అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు. త్రాగునీరు, విద్యుత్, సరైన కూర్చునే ఏర్పాట్లు, గదుల పరిశుభ్రత, ప్రశాంత వాతావరణం వంటి అంశాలను పరిశీలించి, అవసరమైన చోట్ల తక్షణమే మెరుగులు చేర్చాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయగల వాతావరణాన్ని కల్పించాలన్నారు.పరీక్షల నిర్వహణలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఎలాంటి అక్రమాలు, మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం ఇవ్వకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో నియమించిన ఇన్విజిలేటర్లు, సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. పరీక్షల పారదర్శకతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు .పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 (బి) అమలు, భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తు వంటి అంశాలపై కూడా కలెక్టర్ సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద అనవసరంగా గుంపులు గుమికూడకుండా చర్యలు తీసుకోవాలని, బయటి వ్యక్తుల ప్రవేశాన్ని నియంత్రించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీలలో భాగంగా కలెక్టర్ విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. సింగరేణి కాలరీస్ హై స్కూల్ సహా అన్ని పరీక్షా కేంద్రాల్లో 100 శాతం హాజరు నమోదైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు.ఈ తనిఖీలు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా ఏజెన్సీ గ్రామాలలో ఇటుక బట్టీలు, అధికారులు చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్, అంకిత్, కు ఐటిడిఏ పి ఓ కు, బాబురావు వినతి





**భద్రాద్రి జిల్లా మార్చి 23 (తొలి వార్త):**అశ్వాపురం మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల ఏర్పాటుతో సమీప గ్రామాల ప్రజలు వాయుకాలుష్యంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, యదేచ్ఛగా కొనసాగుతున్న ఇటుక బట్టీలపై ప్రభుత్వ అధికారులు తక్షణ మే చర్యలు తీసుకోవాలని. డిమాండు చేస్తూ, సామాజిక సేవకులు కర్నె బాబురావు సోమవారం జిల్లా కలెక్టర అంకిత్ ఐఏఎస్, కు మరియు ఐటిడిఏ పిఓ,రాహుల్ కు, వేరువేరుగా సోమవారం నాడు, ప్రజావాణిలో దరఖాస్తు రూపకంగా, ఫిర్యాదు చేశారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ, వాస్తవానికి ఇటుక బట్టిల నిర్వహణకు భూగర్భగనులు, రెవిన్యూ, నీటిపారుదల, పంచాయితీరాజ్, అటవీ కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్ శాఖ, నుంచి అనుమతులు తప్పకుండా తీసుకోవాలని, ముందుగా మైనింగ్ నుండి బ్రిక్లిన్ సర్టిఫికెట్, తీసుకొని వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా స్థానికంగా మండల తహసిల్దార్ నుంచి అనుమతి తీసుకుని నాలా వచ్చిన తర్వాత బట్టిలను ఏర్పాటు చేసుకోవాలని, కానీ ఇటుకబట్టీల నిర్వాహకులు ఇవేమీ పట్టించుకోకుండా ధనారనే, సంపద, ద్యేయంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతుల్లేకుండా కొనసాగుతూ కలుషిత వాతావరణానికి కారణమవుతున్న ఇటుక బట్టీల వ్యాపారస్తుల,పై గట్టి చర్యలు తీసుకోవటంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికారులతో ఆయన అన్నారు. ఈ సందర్భంగా అధికారులు సమాధానం చెప్పాలని, బాబురావు ప్రశ్నించారు.ఇటుక బట్టీల నిర్వహణతో మొండికుంట, తుమ్మల చెరువు, సర్వాయిపాడు బంజర, జగ్గారం గొల్లగూడెం, సీతారాంపురం గ్రామ పంచాయతీల గ్రామాల ప్రజలు వాతావరణ కాలుష్యం, తో తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినా కనీస పట్టింపు లేదని వాపోయారు. ఇటుక బట్టీల యజమానుల నిర్వాకంతో వ్యవసాయ పంటలు కూడా ధ్వంసమవుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ, అటవీ భూముల్లో అక్రమంగా బట్టీలు నిర్వహిస్తున్నా,రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తుండటం వెనుక ఆంతర్యమేంటో చెప్పాలన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ భూమిలోఇష్టారాజ్యంగా బట్టీలు నడుపుతుండగా, ఈదురు గాలులకు బూడిద పైకి లేచి వ్యవసాయ పనులకు వెళ్తున్న వ్యవసాయ రైతులకు గాని కూలీలకు గాని, ఇళ్ళలో నివాసం ఉంటున్న వారిపై, మరియు, త్రాగు నీటిపై పడుతుండగా, అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. దీనిపై అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేశామని, స్పందన కరువు వవ్వటంతో ప్రజావాణిలో ఐటీడీఏ పీవో, కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని, ఆయన విలేకరుల,కు తెలిపారు.గ్రామాలలో రోజు రోజుకు ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. నిబంధనల ప్రకారం పలుశాఖల నుండి తీసుకున్న అనుమతుల మేరకు కాకుండా ఇష్టానుసారంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నా అటు వైపు కన్నెత్తి చూసే తీరిక అధికారులకు లేకపోవడంతో బట్టీలయజమానులు ఆడిందే ఆటగా తయారైందని విమర్శించారు. కనీసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతుండగా ఇల్లు కట్టుకునే పేదలకు కూడా ఇటుకలు కొనాలన్న విపరీతమైన రేట్లు పెంచారని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే వారికి, ఇటుక బట్టీల వ్యాపారస్తులు తగ్గింపు ధరలకు గృహ నిర్మాణాలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన వలస కార్మికుల చేత వెట్టి చాకిరీ చేయిస్తూ శ్రమ దోపిడికి పాల్పడినా,చిన్న పిల్లల చేత పని చేయిస్తూ బాల కార్మిక చట్టాలను తుంగలో తొక్కినా ఎవరూ పట్టించుకోకుండా, ఇక్కడ పనిచేసే కార్మి కులకు కనీస సౌకర్యాలు కలిపించకుం డా వలస కార్మికులతో పెట్టి చాకిరీ చేయిం చుకోవడంతో కార్మికులు దుర్భర జీవి తాలు గడుపుతున్నారని, పని చేసిన కడుపునిండా తిండి నింప కుండా పిల్లల్ని సైతం బాల కార్మికులుగా మారుస్తున్నారన్నారు. వారి బాల్యాన్ని ఇటుక బట్టీల్లో బందీ చేస్తూ చిన్నారుల జీవితాలను చిదిమేస్తున్నారని ధ్వజ మెత్తారు. ఇంత జరుగుతున్నా పర్యవేక్ష ణ చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరె త్తినట్లుగా వ్యవహరిస్తూ ఇటుక బట్టీల వ్యాపారు లకు అండదండగా అంటున్నారని ఆరోపణలు,వెల్లువెత్తుతున్నాయన్నారు. ఇదిలా ఉంటే రహదారి పక్కనే ఇటుక బట్టీలు ఉండడంతో వాటికి వినియోగించే బూడిద,బొగ్గు,ఊక పదార్థాలను వినియో గించడంతో పూర్తిగా వాతావరణ కాలుష్యం ఏర్పడి, వాహనాలపై వెళ్తున్న ప్రయాణికులకు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అంతేకాకుండా ఇటుక బట్టీల కాల్చడం కోసం కలప అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతుందన్నారు.టన్నుల కొద్దీ కలపను ఇటుక బట్టీలకు తరలతున్న కనీసం ఫారెస్ట్ అధికారులకు పట్టింపేలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఏజెన్సీ ప్రాంతాలలో 1/70 చట్టం, పేసా చట్టాలు ఉన్నా కానీ, అవన్నీ లెక్కచేయకుండా ఇటుక బట్టీల వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న ఇటుక బట్టీల వ్యాపారాలపై, ప్రభుత్వాధికారులు, ఇటుక బట్టీల దందాపై కొరడా జూలిపించి ఇటుక బట్టీల యజమానులపై తక్షణమే చర్యలు చేపట్టాలని కర్నే బాబురావు ప్రభుత్వాధికారులను కోరారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్

### జిల్లా కమిటీ సభ్యులు సురారపు నరేష్

### గుండాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సిరిపురం దశరథ





**యాదాద్రి భువనగిరి,మార్చ్ 23 (తొలి వార్త) జిల్లా ప్రతినిధి :**గుండాల మండల పరిధిలోని వస్తాకొండూర్ ప్రాథమిక పాఠశాలలో రా+ు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కూరెళ్ల ఎల్లయ్య ( 51)ఇటీవలే గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు ఈసందర్భంగా విషయం తెలుసుకున్న (టజేూ) తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు సురారపు నరేష్ మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని వారి నివాసంలో ఏర్పాటుచేసిన దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు ఈకార్యక్రమంలో వారి వెంట గుండాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సిరిపురం దశరథ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిప్పలపల్లి శంకర్ ఎమ్మార్పీఎస్ నాయకులు చెట్టిపల్లి యాదగిరి చెట్టిపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విహారయాత్ర



**నూతనకల్... మార్చి 23 (తొలి వార్త)** :పాఠశాల విద్యార్థుల విహారయాత్రలు ఆనంద దాయకం విద్యావంతం శాస్త్రీయమని అలుగునూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య పేర్కొన్నారు మండల పరిధిలోని అలుగునూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆదివారం గ్రామ సర్పంచ్ కాసా నరేందర్ సహకారంతో విద్యార్థులు హైదరాబాదులోని విహార యాత్రలో భాగంగా మౌంట్ ఒపేరా ను సందర్శించారు పాఠశాల అభివృద్ధిలో భాగంగా పాశం నరేష్ రూ పదివేలు అక్షరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థులకు పెన్నులు పెన్సిల్లు పౌచులు స్కేలు అందజేసినట్లు సోమవారం తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారా బోయిన నాగేశ్వరరావు లింగాల శ్రీనివాస్ రేణుక గ్రామస్తులు పోడేటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిలో పన్నుల వసూలులో వేగం

### బకాయిదారులు తక్షణమే పన్నులు చెల్లించాలి

### మొండి బకాయి దారుల ఆస్తులను జప్తు

### మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి





**చౌటుప్పల్,మార్చి 23(తొలివార్త):**ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూలు ప్రక్రియను ముమ్మరం చేసినట్లు మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..కలెక్షన్ల టార్గెట్‌ను సకాలంలో చేరుకోవాలనే లక్ష్యంతో పట్టణంలోని పలు వార్డులలో పన్నులు చెల్లించని వారికి రెడ్ నోటీసులు జారీ చేయడంతో పాటు,మొండి బకాయిదారుల ఆస్తులను సీజ్ చేయడం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.చౌటుప్పల్ మున్సిపల్ ప్రజలందరూ తమకు సంబంధించిన ఆస్తి పన్ను,నీటి పన్ను మరియు వ్యాపార పన్నులను నిర్ణీత గడువులోగా చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.ముఖ్యంగా,పట్టణ ప్రజలు తమ పన్ను బకాయిలను సకాలంలో చెల్లిస్తేనే కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు మన మున్సిపాలిటీకి లభిస్తాయని,లేనిపక్షంలో ఆ నిధులు నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి బాధ్యతగా పన్నులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి,రెవిన్యూ ఆఫీసర్ అంజయ్య లు మాట్లాడుతూ.. పన్నుల వసూలులో వార్డు ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విధుల్లో ఎవరైనా అలసత్వం వహిస్తే వారిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలని వారు ఆదేశించారు.

# భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

### బహుమతుల ప్రధానోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు







**చౌటుప్పల్,మార్చి23(తొలివార్త):** చౌటుప్పల్ ప్రాంతంలో గత వారం రోజుల నుండి భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా,ఈ టోర్నమెంట్ లో దాదాపు 13 గ్రామాల నుండి క్రికెట్ టీంలు పాల్గొన్నారు.భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఫైనల్ నిర్వహించారు.ముఖ్య అతిదులుగా16 వార్డ్ కౌన్సిలర్ బత్తులజయమ్మ దాసు,బిజెపి నాయకులు అలె చిరంజీవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఎల్లపుడు ముందుండి,చెడు వ్యాసనాలకు,ఆన్లైన్ బెట్టింగ్ ల వైపు వెళ్లొద్దని సూచించారు.ఈ టోర్నమెంట్ లో మొదటి విజేతగా రంగారెడ్డి మల్కాపురం,రెండో విజేతగా శ్రీకాంత్ తంగడపల్లి బహుమతులు పొందారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మున్సిపల్ నాయకులు బండారి. నరసింహ,ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బోయ లింగస్వామి,భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు తోర్పునూరి మల్లేష్ గౌడ్,నక్క లింగస్వామి,లగ్గోని లింగస్వామి,రొట్ట అనిల్ కుమార్,రాజ్ పెరియర్,బోయ అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయాలి



**నూతనకల్.. మార్చి 23 (తొలి వార్త) :**ఆశా కార్యకర్తలకు రూపాయలు 18000వేల కనీస వేతనం అమలు చేయాలని ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు సోమవారం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ చరన్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్త్ ఇన్సూరెన్స్ అమలు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ కాంటాక్ట్ పద్ధతిలో ఆశలను తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఆశాలు ఎల్ సుజాత జ్యోతి సరోజ వినోద రేణుక సరిత నాగమణి సుజాత రజిత సరోజ శైలజ తదితరులు ఉన్నారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
తెలుగు దిన పత్రిక
www.toliveartha.com www.epaper.toliveartha.com
మంగళవారం 24 - 03 - 2026

# క్రెడిట్ అవుతున్న రైతు భరోసా డబ్బులు

**మీకు పడకపోతే వెంటనే ఇలా చేయండి**

**రైతు భరోసా కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం**

**రూ.9వేల కోట్ల రైతు భరోసా నిధుల విడుదల**

**తొలి విడతగా రూ.3,590 కోట్లు అన్నదాతల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్న ప్రభుత్వం**




యాసంగి సీజన్‌కు సంబంధించి పంటల పెట్టుబడి కోసం తెలంగాణ ప్రభుత్వం మొదటి విడతలో 68,89,955 మంది రైతులకు రూ.3,446.94 కోట్ల రైతు భరోసా నిధులను ఆదివారం విడుదల చేసింది. సిద్దిపేట జిల్లా నర్మెటలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి ల్యాప్‌టాప్‌లో బటన్ నొక్కి నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం ఈ నిధులు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయి.మొదటి విడతలో ఎకరం వరకు భూమి ఉన్న వారిని పరిగణనలోకి తీసుకొని 57,44,907.19 ఎకరాలకు ఈ సాయం విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఎకరాకు రూ.6 వేల చొప్పున నిధులను విడుదల చేశారు. నిధుల్లో అత్యధికంగా నల్గొండ జిల్లాలో 5,22,313 మంది రైతులకు రూ.268.57 కోట్లు విడుదల అయ్యాయి. అత్యల్పంగా మేడ్చల్ జిల్లాలో 24,935 మంది రైతులకు రూ.10.43 కోట్లు రిలీజ్ అయ్యాయి. సోమవారం ఉదయం నుంచి రైతుల ఖాతాల్లో నిధులు జమ అవుతాయని, ఆ మేరకు బ్యాంకుల నుంచి మొబైల్ ఫోన్లకు మెసేజ్‌లు వస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఎకరం వరకు భూమి ఉండి, రైతు భరోసా నిధులు జమ కాని వారు సంబంధిత వ్యవసాయాధికారిని సంప్రదించాలని కోరారు.

**ఆర్బీఐ ద్వారా బ్యాంకులకు :** తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 73 లక్షల మంది రైతులున్నారు. వీరిలో తొలి విడతలో ఒక ఎకరం వరకు సాయం అందించనున్నారు. దీనికోసం రూ.3,590 కోట్లు ఆదివారం ఆర్బీఐ ద్వారా బ్యాంకులకు, అటు నుంచి రైతులకు చేరవేస్తారు. అయితే ఆదివారం సెలవు కావడంతో ఈ నిధులు సోమవారం అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో జమవుతున్నాయి. రెండో విడతగా 20 రోజుల అనంతరం రూ.2,650 కోట్లు, తర్వాత మూడో విడతగా రూ.2,760 కోట్లను విడుదల చేస్తారు. తెలంగాణలోని మొత్తం రైతుల్లో 24.32 లక్షల మందికి ఎకరం వరకు వ్యవసాయ భూమి ఉంది. మిగిలిన 48.68 లక్షల మందికి ఎకరం కంటే ఎక్కువ వ్యవసాయ భూములు ఉన్నాయి. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రెండు సీజన్లలో 30 రకాల పంటలను పండిస్తున్నారు. వీటిని 2.14 కోట్ల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఇందులో 1.28 కోట్ల ఎకరాల్లో వరి, 50 లక్షల ఎకరాల్లో పత్తి ప్రధాన పంటలుగా వేస్తున్నారు. తర్వాత స్థానాల్లో మొక్కజొన్న, కందులు, సోయాబీన్ ఉన్నాయి.

**ఆర్థిక సమస్యలున్నా సరే :** సిద్దిపేట సభలో నిధుల విడుదల సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి, ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా రైతుల విషయంలో వెనకడుగు వేయటం లేదని పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలు అభివృద్ధికి అవరోధంగా మారాయని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా, రైతు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా నిధులను మొత్తం 3 విడతల్లో పూర్తి చేస్తామని, 45 రోజుల్లో 3 విడతల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేయనున్నామని వెల్లడించారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి, రుణమాఫీ కూడా చేశామని గుర్తు చేసిన సీఎం, వరికి బోనస్ ఇస్తున్నామని, వరదల వల్ల నష్టపోతే పరిహారం ఇస్తున్నామని వివరించారు. రైతుల కోసం ఇప్పటివరకు రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు.


**పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలి :** తెలంగాణ ప్రాంతం నిజాం కాలంలోనే వాణిజ్య పంటలకు ప్రసిద్ధిగా ఉండేదని గుర్తు చేసిన సీఎం, రాష్ట్రంలో పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలని పిలుపునిచ్చారు. గతంలో రంగారెడ్డి జిల్లాలో కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు బాగా పండించే వారని, రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల రంగారెడ్డి జిల్లా పంటల సాగు తగ్గిందన్నారు. ఫలితంగా కూరగాయలు, పండ్లు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే కేంద్రం 50 లక్షల టన్నుల వరి మాత్రమే కొంటామని చెప్తోందన్న ఆయన, పంట మార్పిడి ద్వారా మాత్రమే వ్యవసాయం లాభసాటి అవుతుందని స్పష్టం చేశారు.సిద్దిపేటలో నిర్మించిన ఫ్యాక్టరీ కొడంగల్‌లోనూ నిర్మించాలని మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేస్తున్నా. అంకాపూర్ రైతులను ఆదర్శంగా తీసుకుని రైతులంతా ముందుకెళ్లాలి. తెలంగాణలో ఒక్కో జిల్లా, ఒక్కో పంటకు ప్రసిద్ధి. తెలంగాణలో సారవంతమైన భూములున్నాయి. కష్టపడే రైతులు ఉన్నారు. మన పంటలను ఎగుమతి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది.

# బంగారం ఎరగా వేసి ప్లాన్ వేశారు

**ఎత్తుకు పైఎత్తు వేసి పోలీసులు అరెస్టు చేశారు**

**బంగారాన్ని తక్కువ ధరకు అమ్ముతానని ఎరేసి బంగారాన్ని కొనుగోలు చేసేందుకు వచ్చిన వ్యక్తిని బెదరగొట్టి అతని నుంచి డబ్బులు తీసుకుని అందరూ పంచుకోవాలని ప్లాన్**

**ముఠా ఆటకట్టించిన పోలీసులు**



తక్కువ ధరకు బంగారం ఇస్తామని వల వేస్తారు. మాయమాటలు చెప్పి నమ్మిస్తారు. డబ్బు తీసుకుని పలానా చోటుకు వస్తే ఈ చేతిలో బంగారం పెడ్తామని మాటిస్తారు. తీరా డబ్బులతో అక్కడికి వెళ్తే హఠాత్తుగా పోలీసుల వేషాలతే రంగ ప్రవేశం చేస్తారు. ఇలా బంగారం కొనడమేంటని బెదరగొడుతారు. ఆపై ఆ వ్యక్తి చేతిలోంచి సొమ్ము తీసుకుంటారు. ముఠా మొత్తం కలిసి వాటాలేసుకుంటారు. ఇదీ ఆ ముఠా సభ్యుల ప్లాన్. కానీ పోలీసులు వారి ఆగడాన్ని ముందుగానే తెలుసుకుని ఆటకట్టించారు.విజయవాడ టాస్క్ ఫోర్స్ పోలీసులు డెకాయ్ ఆపరేషన్ ముఠాను పక్కా సమాచారంతో పట్టుకున్నారు. నలుగురు సభ్యులుగా ఉన్న ఈ ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠాలో ఒకరు గతంలో విధుల నుంచి తొలగించిన హోంగార్డు కూడా ఉండటం గమనార్హం. ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్న పోలీసులు గుణదల స్టేషన్లో వారిపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

**నిందితుల ఆగడాలు ఇలా:** ఏలూరు జిల్లా కైకలూరుకు చెందిన నాగరాజు కుమార వర్మ హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో స్థిరపడ్డాడు. తాను బ్యాంకులకు కన్సల్టెంట్‌గా పని చేస్తున్నానని మాయ మాటలతో ఎర వేస్తాడు. పెద్ద పెద్ద అధికారులను, అమాయకులను ఆసరాగా చేసుకుని నల్లధనాన్ని తెలుపుగా మార్చి ఖాతాల్లో జమ చేస్తానని చెప్తూ మోసాలు చేస్తూంటాడు.హైదరాబాద్‌లో వర్మ మీద పూర్వం నకిలీ కరెన్సీ కేసు ఉన్నట్లు తెలిసింది. విజయవాడలో ఇతనికి ఇటీవల కొండేటి హరికృష్ణతో పరిచయం ఏర్పడింది. 2007 నుంచి హోంగార్డుగా పని చేస్తున్న హరికృష్ణ ప్రవర్తన సరిగ్గా లేకపోవడంతో, మోసాలు చెయ్యడం పరిపాటిగా చేసుకోవడం వల్ల 2023లో అతడిపై చర్యలు తీసుకున్న అధికారులు హరికృష్ణను విధుల నుంచి తొలగించారు.దుర్గగుడిలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఏ. కొండూరులో ఓ పేకాట శిబిరం వద్దకు వెళ్లి డబ్బులు వసూలు చేశాడు. దీనిపై అక్కడ కేసు నమోదైంది. ఆ సమయంలో తొలగించారు. తిరిగి ఆ తర్వాత భవానీపురం స్టేషన్ పరిధిలో మీడియా అని చెప్పి డబ్బు వసూలు చేస్తున్న వ్యవహారం వెలుగు చూడడంతో కేసు నమోదైంది. వర్మతో పరిచయం అయిన తర్వాత అతని స్నేహితులు సురేష్, కిరణ్‌లతో కలసి ముఠాగా ఏర్పడ్డారు. విజయవాడకు చెందిన శ్రీనివాస్‌కు నల్లధనాన్ని సాధారణంగా మారుస్తానని చెప్పి డబ్బు తీసుకుని తిరిగి ఇవ్వలేదు.దీనిపై పలు సార్లు అడిగినా అదిగో ఇదితో అంటూ కాలయాపన చేశాడు. ఇటీవల గట్టిగా అడిగే సరికి తన వద్ద 2 కిలోల బంగారం ఉందని, తక్కువకే ఇస్తానని, కొనుగోలుదారు ఉంటే చెప్పమన్నాడు. తన వద్ద రూ.2 కోట్లు డబ్బు ఉందని, తానే తీసుకుంటానని ప్రసాద్ చెప్పాడు. దీనికి ఇద్దరూ ఒప్పుకున్నారు. ఈ విషయాన్ని ప్రసాద్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో వర్మ హైదరాబాద్ నుంచి బయలుదేరి ఆదివారం మధ్యాహ్నం విజయవాడ చేరుకున్నాడు.ప్రసాద్‌ను కలసి వర్మ మాట్లాడుతున్నాడు. తాను బ్యాగులో రూ.2 కోట్లు తెచ్చానని చెప్పాడు. ముందే వేసుకున్న ప్రణాళిక మేరకు హరికృష్ణ ఎస్సై వేషంలో, సురేష్, కిరణ్‌లు కానిస్టేబుళ్లుగా డ్రెస్ వేసుకుని అక్కడకు వచ్చారు. తాము పోలీసులమని హడావుడి చేశారు. ఇంతలో టాస్క్ ఫోర్స్ పోలీసులు రంగప్రవేశం చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు.

# 'అన్నా - మీ అకౌంట్లోకి కొన్ని డబ్బులు పంపిస్తా - కాదనకు ప్లీజ్'

**కాజేసిన సొమ్మును బదిలీ చేసేందుకు మ్యూల్ ఖాతాలు**

**వాటిని సమకూర్చుకోవడంలో నేరగాళ్ల కొత్త మోసం**

**సామాజిక మాధ్యమాల ద్వారా ఏజెంట్ల నియామకం**

**కమీషన్ ఆశ చూపి ఖాతాలను వాడుకుంటూ మోసాలు**



'అన్నా. నాకు ఓ వ్యక్తి డబ్బు ఇవ్వాలి. దానిని చెల్లించకుండా చాలా రోజులుగా ఇబ్బంది పెడుతున్నాడు. ఇప్పుడేమో ఇస్తా అంటున్నాడు. అయితే బ్యాంకు ఖాతాకే బదిలీ చేస్తా అంటున్నాడు. ప్రస్తుతం నా అకౌంట్‌లో లిమిట్ దాటిపోయింది. ఇప్పుడు పంపొద్దంటే, మళ్లీ దొరకడు. కొంచెం నీ బ్యాంక్ అకౌంట్ నంబర్ ఇస్తే అందులోకి ట్రాన్స్‌ఫర్ చేయమని అతడికి చెబుతా. కావాలంటే నీకు కమీషన్ ఇస్తాను. ప్లీజ్ కాదనకు.' ఈ మాటలు వింటే ఎదుటి వ్యక్తి అవసరం తప్ప, ఏమైనా అనుమానం కలుగుతోందా? కానీ ఇది సైబర్ నేరగాళ్ల కొత్త తరహా పన్నాగం.ఇటీవలి అనేక ఉదంతాలు ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. సైబర్ నేరస్థుల ముఠాలకు అవసరమైన మ్యూల్ ఖాతాలను కమీషన్ ఆశపెట్టి బ్యాంకు అకౌంట్లను వినియోగించుకుంటున్నారు. బ్యాంక్ అకౌంట్లను సమకూర్చుకోవడంలో ఇదే మొదటి మెట్టు అని అధికారులు చెబుతున్నారు. గత సంవత్సరం సుమారు 5 వేల వరకు మ్యూల్ అకౌంట్లను దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఇంకా వెలుగులోకి రానివి భారీ సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది.

**రాష్ట్రంలో 782 లావాదేవీలతో ప్రమేయం :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంకులో వెలుగుచూసిన మ్యూల్ ఖాతాల కేసులో సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల దర్యాప్తులో లింకు బయటపడింది. దీంతో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) గత నెల 25న ఆపరేషన్ క్రాక్‌డౌన్‌ను నిర్వహించింది. దీనిలో ఒకేసారి 16 జిల్లాల్లోని వివిధ బ్యాంకుల్లో తనిఖీలు నిర్వహించారు. దీనిలో 1,888 అనుమానిత మ్యూల్ అకౌంట్ల కేవైసీలను పరిశీలించారు. దీంతో దేశవ్యాప్తంగా 9,431 సైబర్ నేరాలు, తెలంగాణలో 782 లావాదేవీలతో ప్రమేయమున్నట్లు తెలిసింది. హైదరాబాద్ సుల్తాన్‌బజార్‌లోని ఓ బ్యాంకు ఖాతాకు 496 సైబర్ నేరాల ఫిర్యాదులు రాగా, సూర్యాపేట జిల్లాలోని 4 బ్యాంకుల్లోని 298 ఖాతాలకు సైబర్ నేరాల లావాదేవీలతో సంబంధమున్నట్లు బహిర్గతమైంది.

**కాజేసిన సొమ్మును బదిలీ చేసేందుకు :** కంబోడియా, లావోస్, మయాన్మార్ దేశాల్లోని నేరస్థులు ముఖ్యంగా డిజిటల్ అరెస్టు, నకిలీ ఫోన్ కాల్స్, లింక్స్‌ద్వారా నగదు కాజేసే తదితర మోసాలు చేస్తున్నారు. దీని ద్వారా బాధితుల బ్యాంకు ఖాతాలోని సొమ్మును కాజేస్తున్నారు. అలా కాజేసిన సొమ్మును బదిలీ చేసేందుకు మ్యూల్ అకౌంట్లు అవసరమవుతున్నాయి. వాటి కోసం ఫేస్‌బుక్, వాట్సాప్, టెలిగ్రాంల ద్వారా ప్రకటనలు ఇస్తున్నారు. దీని కోసం కొందరిని ఏజెంట్లుగా నియమించుకుంటున్నాయి. వీరు తమకు పరిచయమున్న వారిలో వ్యాపారం చేసి నష్టపోయిన వారిని, డబ్బు సంపాదనపై ఆశ, అవసరమున్న వారిని ఎంచుకుంటున్నారు. వారికి కమీషన్ ఇస్తామంటూ ఆశచూపుతున్నారు. ఈ రకంగా చిక్కిన వారితో సేవింగ్స్, కరెంట్ ఖాతా (మ్యూల్)లను తెరిపిస్తున్నారు. అనంతరం ఖాతాల క్రెడెన్షియల్స్‌ను దశల వారీగా సైబర్ ముఠాలకు చేరవేస్తున్నారు.

**రూ.లక్ష వరకు కమీషన్ :** ఒక్కో మ్యూల్ అకౌంట్‌కు రూ.లక్ష వరకు కమీషన్ ఇస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. సైబర్ నేరాల బాధితులు బ్యాంక్ అకౌంట్ల నుంచి తొలుత ఐదారు దశల వరకు మ్యూల్ ఖాతాల్లోనికే ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ప్రధాన ఏజెంట్లు ఏటీఎం లేదా బ్యాంకు ఖాతాల నుంచి సొమ్మును విత్‌డ్రా చేస్తున్నారు. వీటిని క్రిప్టో కరెన్సీలోకి మార్చి, ఫారిన్ మనీ ఎక్స్ఛేంజీల ద్వారా విదేశాలకు చేరవేస్తున్నారు."ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తులపై అనేక విధాలుగా సైబర్ ముఠాలు వలేస్తున్నాయి. వాటిలో ప్రధానంగా తమ నగదును మీ ఖాతా ద్వారా బదిలీ చేసుకుంటామని అంటారు. రుణాలిప్పిస్తామని చెప్పి ఇంకో రకంగా మోసగిస్తున్నారు. 5 నెలల క్రితం బాధ్యతలు చేపట్టిన బ్యాంకు మేనేజర్ 30 కరెంట్ (మ్యూల్) ఖాతాలు తెరిపించి రూ.30 లక్షల కమీషన్‌ను తీసుకున్నట్లు తేలింది. ఇలా కమీషన్ ఆశతో జైలు పాలుకావొద్దు.

# ఎర్ర'బంగారం' - మార్కెట్లో ఆశాజనకంగా మిరప ధర

**క్వింటాకు సగటున రూ.20 వేలు**

**గతేడాది అమాంతం పడిపోయిన మిర్చి ధరలు**

**ప్రస్తుతం గరిష్ఠ ధర పలుకుతున్న 2043 రకం మిర్చి**



ఏపీలో మిరప రైతు గతంలో అప్పుల ఊబిలో కూరుకుపోయి తీవ్ర ఇబ్బందులపాలయ్యాడు. దాంతో ఇక మిరపను సాగుచేయలేనంటూ కొందరు వైదొలిగారు. మరికొందరైతే చేస్తున్నటువంటి సాగును మరికొంత తగ్గించుకున్నారు. కానీ ఈ ఏడాది మాత్రం మిర్చికి ధర ఆశాజనకంగా ఉంది.

**క్వింటాలుకు సగటున రూ.20,000:** జనవరి నుంచి మిర్చి ధరల్లో క్రమ క్రమంగా పెరుగుదల నమోదైంది. దాదాపు క్వింటాలుకు సగటున రూ.20,000 వరకు లభిస్తోంది. జనవరిలో నమోదైన మిర్చి ధరతో పోల్చితే సగటున క్వింటాలుకు రూ.5,000 పైగానే పెరిగింది. అదే విధంగా మిర్చికి ఉన్న డిమాండ్ నేపథ్యంలో వ్యాపారులు గ్రామాలకు చేరుకుని మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా రైతుల వద్ద నుంచే కొనుగోలు చేస్తున్నారు.గత నాలుగైదేళ్లుగా నష్టాలను చూసిన మిర్చి రైతులకు ఈ సంవత్సరం మాత్రం మార్కెట్ కొంచెం ఉపశమనాన్ని ఇచ్చిందని చెప్పవచ్చు. అంతేకాకుండా శీతల గోదాముల్లోని సరకు కొద్ది కొద్దిగా తగ్గుతోంది. ఇక గుంటూరు మార్కెట్ యార్డుకు గత వారంలో 1.29 లక్షల బస్తాల మిరప రాగా 1.26 లక్షల బస్తాల కొనుగోళ్లు పూర్తయ్యాయి.

**అన్ని రకాలకు ధరల్లో పెరుగుదల:** మిర్చి విషయానికొస్తే ఈ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు. కర్ణాటక, తెలంగాణ, గుజరాత్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో సైతం మిర్చి సాగు తగ్గింది. మొత్తం మీద అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ అధికంగా ఉండటంతో జనవరి నెల నుంచి ధరల్లోని పెరుగుదల నమోదవ్వడం గమనార్హం. కిందటి ఏడాది రూ. 10,000 లోపు విక్రయించిన మిరప రకాలకు నేడు రూ.20,000 పైగానే ధర పలుకుతోంది. జనవరి నెలలో అన్ని రకాలకు ధరల్లో పెరుగుదల నమోదైనప్పటికీ, సన్నరకాలకు మాత్రం అంతగా డిమాండ్ లేకపోవడం గమనించదగ్గ విషయం.కానీ ఈ రకం నిల్వలు ప్రస్తుతం తగ్గిపోవడంతో వ్యాపారులు ప్రస్తుతం వాటిని కొనుగోలు చేసేందుకు తీవ్రంగా పోటీ పడుతున్నారు. ఇక జనవరి, ఫిబ్రవరిలో రూ.15,000 ఉన్నటువంటి తేజ రకం మిర్చి ధర ప్రస్తుతం మాత్రం 19,500కు గరిష్టంగా చేరుకుంది. అదే విధంగా తాలు ధరలు క్వింటాలుకు రూ.10,000 కు పైగానే ఉన్నాయి. మార్కెట్‌లో ప్రస్తుతం ధరలు సమృద్ధిగా ఉండటంతో రైతులు మిర్చి కోతలు కోసిన వెంటనే వాటిని త్వరితగతిన ఆరబెట్టి విక్రయించేస్తున్నారు.

**సానుకూలంగా ధరలు:** అంతేకాకుండా శీతల గోదాముల్లోని దాదాపు 40 లక్షల బస్తాలు నిల్వ ఉన్నాయి. వీటిలో పాత మిరప 10 లక్షల వరకు ఉండొచ్చని ప్రాథమిక అంచనా ఉంది. ఇక ఏపీవ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో దాదాపు 5 లక్షల బస్తాలున్నాయి. అందుకు అనుగుణంగా ప్రస్తుతం ధరలు సైతం అనుకూలించడంతో గోదాములకు ఆశించినంత సరకు రాకపోవచ్చని శీతల గోదాముల యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సురేంద్రబాబు ఈ సందర్భంగా వెల్లడించారు.అదే విధంగా వాస్తవానికి గతంతో పోల్చినట్లయితే మిర్చి సాగుకు పెట్టుబడులు ఇప్పుడు భారీగా పెరిగాయి. అన్ని ఖర్చులూ కలుపుకుని ఎకరాకు రూ.4 లక్షల వరకు వ్యయమవుతోంది. ఎకరానికి 25 క్వింటాళ్ల దిగుబడి వస్తే సగటున క్వింటాలుకు రూ.18,000 ధర లభించినట్లయితే రూ. 4.50 లక్షల వరకు చేతికొస్తుంది.గత సంవత్సరం ఎక్కువ రకాల మిర్చి ధరలు క్వింటాలుకు రూ.9,000 నుంచి రూ.10,000 లోపే నమోదయ్యాయి. దాంతో ఆశించిన ధర లభించకపోవడంతో సన్నరకం మిరపసాగు, ఉత్పత్తి 50 శాతం తగ్గిపోయింది. నల్లతామర తెగులు ఉద్ధృతంగా పెరిగింది. ఫలితంగా వారానికి దాదాపు ముడు నుంచి నాలుగు సార్లు మిర్చి పంటకు రసాయనాలను పిచికారీ చేయాల్సిన పరిస్థితి ఉండేది. దీనికితోడు జెమిని వైరస్ ప్రభావం సైతం పెరిగింది. పెట్టుబడులు కూడా దానికి తగినట్లే భారీగా పెరిగాయి.

# టీడీఆర్ నిబంధనల్లో మార్పు

**21 మీటర్లు దాటితేనే హైరైజ్ బిల్డింగ్**

**భవన నిర్మాణ నిబంధనలు సవరించిన ప్రభుత్వం**

**సెట్‌బ్యాక్‌ల్లోనూ టీడీఆర్ మినహాయింపులు**

**అదనపు అంతస్తుల నిర్మాణానికి వెసులుబాటు**

**ఆకాశహర్మ్యాల కనీస ఎత్తును 18 మీటర్ల నుంచి 21 మీటర్లకు పెంపు**



నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పులకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ వినియోగంతో భవనాల అదనపు అంతస్తుల నిర్మాణంలో వెసులుబాటు, సెట్‌బ్యాక్‌ల్లో మినహాయింపులను కల్పించింది. ఇప్పటివరకు అమలవుతున్న ఆకాశహర్మ్యాల కనీస ఎత్తును 18 నుంచి 21 మీటర్లకు పెంచుతున్నట్లు తెలిపింది.భవన నిర్మాణ నిబంధనలు-2012లో రేవంత్ రెడ్డి సర్కారు సవరణలు చేసింది. కొత్తగా మరిన్ని నిబంధనలను అందులో పొందుపరిచింది. ఈ మేరకు మెట్రోపాలిటన్ ఏరియా స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపై భవన నిర్మాణ నిబంధనల మేరకు రోడ్డు వెడల్పు, ప్లాటు విస్తీర్ణం ఆధారంగా అనుమతించిన ఎత్తు వరకు మాత్రమే నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటుంది.

**వెయ్యి నుంచి 750 మీటర్లకు తగ్గింపు :** ఈ లెక్కన ప్లాటు విస్తీర్ణం 1000 చదరపు మీటర్లు దాటితేనే గరిష్ఠంగా 18 మీటర్ల ఎత్తు వరకు అంటే జీ+ఐదు అంతస్తుల భవన నిర్మాణానికి పర్మిషన్ ఉండేది. టీడీఆర్ కొనుగోలు చేసినా అదనపు అంతస్తులు కట్టుకునేందుకు మాత్రం వెసులుబాటు లేదు. తాజా సవరణల్లో టీడీఆర్ వినియోగిస్తూ నిర్మాణం 21 మీటర్ల ఎత్తువరకు అంటే జీ+ఆరు అంతస్తులు నిర్మించుకునేందుకు వెసులుబాటును కల్పించింది. అలాగే ఈ నిర్మాణానికి ప్లాటు కనీస విస్తీర్ణాన్ని వెయ్యి నుంచి 750 చదరపు మీటర్లకు తగ్గించింది. కొత్త నిబంధనల ప్రకారం టీడీఆర్ వినియోగం ద్వారా 750 నుంచి 2000 చదరపు మీటర్ల వరకు ప్లాటు విస్తీర్ణంలో భవన నిర్మాణాన్ని 18 మీటర్ల నుంచి 21 మీటర్ల ఎత్తు వరకు నిర్మించుకునే అవకాశం ఉంది. అయితే వాహనాల పార్కింగ్, ఇతర నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఈ నిబంధనల్లో సర్కారు స్పష్టం చేసింది.ప్లాటు విస్తీర్ణం 2 వేల చదరపు మీటర్ల కంటే ఎక్కువగా ఉంటే ఆ స్థలంలో టీడీఆర్ ద్వారా అదనపు అంతస్తులు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. రోడ్డు కనీస వెడల్పు 40 అడుగులకు మించి ఉంటే ఆ ప్లాటులో జీ+5 అంతస్తులకు మించి అదనంగా మరో మూడు అంతస్తుల నిర్మాణం చేసుకోవచ్చు. రోడ్డు వెడల్పు 60 అడుగులకు మించి ఉంటే అదనంగా నాలుగు అంతస్తులు, 80 అడుగులకు మించితే ఐదు అంతస్తులు కట్టుకునే అవకాశం ఉంది.

**10 శాతం మినహాయింపు :** ఇలా నిర్మాణం చేపట్టాలంటే ఫైర్ డిపార్ట్‌మెంట్, ఎయిర్‌పోర్టు, ఇతర నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపింది. ఆకాశహర్మ్యాలు కాని బహుళ అంతస్తుల భవనాలు అంటే కనీస ఎత్తు 21 మీటర్లకు తక్కువగా ఉండే నిర్మాణాలు చేపట్టేటప్పుడు టీడీఆర్ వినియోగంతో సెట్‌బ్యాక్‌లో మినహాయింపు పొందేందుకు అనుమతి ఇచ్చింది. అయితే ఆయా భవనాలకు నిర్దేశించిన కనీస సెట్‌బ్యాక్‌ను మాత్రం పాటించాలని స్పష్టం చేసింది. హైరైజ్‌లకు టీడీఆర్ వినియోగం ద్వారా కనీస సెట్‌బ్యాక్ నిబంధనల్లో 10 శాతం మినహాయింపు పొందొచ్చని తెలిపింది. ఈ నిర్మాణాలకు అన్నివైపులా కనీసం 7 ుటర్ల సెట్‌బ్యాక్ ఉండాలని స్పష్టం చేసింది.టౌన్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ మాస్టర్‌ప్లాన్‌లో పేర్కొన్న రోడ్డు వెడల్పు తగ్గించినా, సవరించినా, ఆ రోడ్డును తొలగించినపుడు ఆ స్థలానికి సమానమైన డెవలప్‌మెంట్, వినియోగ మార్పిడి ఛార్జీలు లేదా ఆ టీడీఆర్‌కు సమానమైన రుసుములను చెల్లించాలి. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో పదో అంతస్తు తర్వాత చేపట్టే అదనపు అంతస్తుల నిర్మిత స్థలంలో పది శాతానికి టీడీఆర్‌ను వినియోగించాలని గతేడాదే ప్రభుత్వం పేర్కొన్న సంగతి తెలిసిందే.తాజాగా రాష్ట్ర ప్రభుత్వం టీడీఆర్ వినియోగాన్ని తగ్గించింది. 10 నుంచి 20 అంతస్తుల వరకు నిర్మిత స్థలంలో 3 శాతం నిర్మిత స్థలానికి సమానమైన అలాగే 20 అంతస్తులకు మించితే ఆ మొత్తం నిర్మిత స్థలంలో 5 శాతం నిర్మిత స్థలానికి సమానమైన ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ వినియోగించాలని తెలిపింది. భవన నిర్మాణ అనుమతి కోసం అప్లై చేసే సమయంలో 50 శాతం టీడీఆర్ వినియోగిస్తున్నట్లు పత్రాలు సమర్పించాలి. మిగతా 50 శాతం టీడీఆర్ పత్రాలను నివాస యోగ్యత పత్రం జారీ సమయంలో సమర్పించాల్సి ఉంటుంది.

# త్వరలో ప్రపంచవ్యాప్తంగా పెరగనున్న వడ్డీ రేట్లు



ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఒక క్లిష్టమైన దశలో ఉంది. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం, ఇంధన ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం వంటి అంశాలు ఆర్థిక వేత్తలను కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ నుండి యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ వరకు అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్ల పెంపు) దిశగా ఆలోచన చేస్తున్నాయి. ఈ మార్పులు సామాన్యుడి రుణాలపై, ప్రపంచ మార్కెట్లపై ఎలాంటి ప్రభావం చూపుతాయో ఇప్పుడు వివరంగా చూద్దాం.యుద్ధం, ఇంధన ధరల సెగఇరాన్ – ఖతార్ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్ ను అతలాకుతలం చేశాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్ఎన్జీ ప్లాంట్ పై జరిగిన దాడుల వల్ల గ్యాస్ ధరలు రెట్టింపు అయ్యాయి. క్రూడ్ ఆయిల్ ధరలు బ్యారెల్‌కు 119 డాలర్లను దాటడం ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోసింది. దీనివల్ల వస్తువుల తయారీ ఖర్చు, రవాణా ఛార్జీలు పెరిగి సామాన్యుడిపై భారం పడుతోంది. ఈ పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచడం తప్ప మరో మార్గం లేదని భావిస్తున్నాయి.ప్రపంచ దేశాల నిర్ణయాలు ఇవే..యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (జుజదీ) వచ్చే నెలలోనే వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ కూడా ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు 'హాకిష్' (కఠినమైన) వైఖరిని అవలంబిస్తోంది. అమెరికాలో ఫెడరల్ రిజర్వ్ అధికారులు ప్రస్తుతానికి రేట్లను స్థిరంగా ఉంచినప్పటికీ, 2026 నాటికి ద్రవ్యోల్బణం అంచనాలను 2.7 శాతానికి పెంచారు. అంటే భవిష్యత్తులో అక్కడ కూడా వడ్డీ రేట్ల పెంపు ఉండవచ్చనే సంకేతాలు అందుతున్నాయి. మరోవైపు ఆస్ట్రేలియా, ఐస్ ల్యాండ్ వంటి దేశాలు ఇప్పటికే తమ పాలసీలను కఠినతరం చేశాయి.మార్కెట్లు, సామాన్యుడిపై ప్రభావంవడ్డీ రేట్లు పెరిగితే హోమ్ లోన్లు, కార్ లోన్లు, వ్యక్తిగత రుణాల మీద వడ్డీ భారం పెరుగుతుంది. ఇది ప్రజల కొనుగోలు శక్తిని తగ్గించి, వ్యాపార కార్యకలాపాలను మందగింపజేస్తుంది. అయితే చైనా వంటి దేశాల్లో చమురు ధరల పెరుగుదల వల్ల డీఫ్లేషన్ (ధరల తగ్గుదల) నుండి బయటపడే అవకాశం ఉన్నా.. కంపెనీల లాభాలు మాత్రం తగ్గుముఖం పట్టే ప్రమాదం ఉంది. చిలీ, ఘనా వంటి ఎమర్జింగ్ మార్కెట్లు కొంత మేర వృద్ధిని సాధిస్తున్నప్పటికీ.. గ్లోబల్ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి వల్ల ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.మొత్తానికి ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు ఒక కత్తి మీద సాము చేస్తున్నాయి. ఒకవైపు పెరుగుతున్న ఇంధన ధరలు ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంటే, మరోవైపు వడ్డీ రేట్ల పెంపు ఆర్థిక వృద్ధిని దెబ్బతీసే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో వడ్డీ రేట్లు పెంచడం అనేది అనివార్యంగా కనిపిస్తోంది. యుద్ధ మేఘాలు తొలగి, సరఫరా వ్యవస్థలు మెరుగుపడితే తప్ప మార్కెట్లు సాధారణ స్థితికి రావు. ఇన్వెస్టర్లు తమ పెట్టుబడి వ్యూహాలను మారుతున్న వడ్డీ రేట్లకు అనుగుణంగా మార్చుకోవడం ఇప్పుడు చాలా అవసరం.

# సిలికాన్ వ్యాలీకి ఏమైంది టెక్ కంపెనీలు బెంగళూరుని వదిలి ఎందుకు వెళ్లిపోతున్నాయి



దశాబ్దాలుగా భారతదేశపు సిలికాన్ వ్యాలీగా వెలుగొందుతున్న ఒకే ఒక్క నగరం బెంగళూరు . ప్రపంచ స్థాయి ఐటీ కంపెనీలకు, స్టార్టప్‌లకు ఈ నగరం ఒక కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది. అయితే ఇటీవల కాలంలో ఒక ఆందోళనకరమైన ట్రెండ్ కనిపిస్తోంది. భారతదేశపు అతిపెద్ద టెక్ దిగ్గజాలు , విదేశీ కంపెనీలు బెంగళూరును వదిలి ఇతర నగరాల వైపు చూస్తున్నాయి. ఒకప్పుడు ఐటీ రంగానికి స్వర్గధామంగా ఉన్న ఈ నగరం నుండి కంపెనీలు ఎందుకు వెళ్ళిపోతున్నాయో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.మౌలిక సదుపాయాల కొరత, ట్రాఫిక్ నరకంటెక్ కంపెనీలు వెళ్ళిపోవడానికి ప్రధాన కారణం బెంగళూరులోని ట్రాఫిక్ సమస్యలు. ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే నగరాల్లో ఇది ఒకటిగా నిలిచింది. గంటల తరబడి ట్రాఫిక్ లో చిక్కుకోవడం వల్ల ఉద్యోగుల ఉత్పాదకత దెబ్బతినడమే కాకుండా లాజిస్టిక్స్ ఖర్చులు కూడా పెరుగుతున్నాయి. రోడ్ల దుస్థితి, వర్షం వస్తే నీట మునిగే ప్రాంతాలు వంటి అంశాలు అంతర్జాతీయ స్థాయిలో నగరం యొక్క ప్రతిష్టను దెబ్బతీశాయి. కంపెనీలు తమ ఆపరేషన్స్ సజావుగా సాగాలంటే మెరుగైన మౌలిక సదుపాయాలు ఉన్న నగరాలను ఎంచుకోవాలని భావిస్తున్నాయి.తీవ్రమైన నీటి ఎద్దడి, జీవన వ్యయంగత కొంతకాలంగా బెంగళూరు లో నీటి సమస్య తీవ్రతరమైంది. ఐటీ పార్కులు ఉన్న ప్రాంతాల్లో నీటి కొరత వల్ల నిర్వహణ ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. దీనికి తోడు నగరంలో జీవన వ్యయంసామాన్యులకు అందనంత ఎత్తుకు చేరింది. అద్దెలు పెరగడం, నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకడం వల్ల టాలెంటెడ్ ఉద్యోగులు తక్కువ ఖర్చుతో కూడిన ఇతర నగరాలకు వెళ్ళడానికి ఆసక్తి చూపుతున్నారు. దీంతో కంపెనీలు కూడా ప్రతిభావంతులైన ఉద్యోగులను ఆకర్షించేందుకు ఇతర రాష్ట్రాల వైపు మొగ్గు చూపుతున్నాయి.పోటీలో ఇతర నగరాలుబెంగళూరు ఎదుర్కొంటున్న సమస్యలు ఇతర నగరాలకు వరంగా మారాయి. హైదరాబాద్, పూణే, నోయిడా , చెన్నై, వైజాగ్ వంటి నగరాలు ఐటీ కంపెనీలను ఆకర్షించేందుకు మెరుగైన రాయితీలు, మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ఐటీ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యత వల్ల అనేక కంపెనీలు తమ కార్యాలయాలను బెంగళూరు నుండి హైదరాబాద్ కు మారుస్తున్నాయి. ప్రభుత్వం కూడా టైర్- 2 నగరాల వైపు పరిశ్రమలను ప్రోత్సహిస్తుండటంతో టెక్ జెయింట్స్ తమ విస్తరణను కేవలం ఒకే నగరానికి పరిమితం చేయడం లేదు.మొత్తానికి బెంగళూరు నగరం తన సిలికాన్ వ్యాలీ హోదాను కాపాడుకోవాలంటే తక్షణమే మౌలిక సదుపాయాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, పౌర సంస్థలు సమన్వయంతో పనిచేసి ట్రాఫిక్, నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపకపోతే మరిన్ని కంపెనీలు నగరాన్ని వదిలి వెళ్లే ప్రమాదం ఉంది. ఐటీ హబ్ గా తన వైభవాన్ని తిరిగి పొందాలంటే బెంగళూరు తన పాత సమస్యల నుండి బయటపడాల్సిందే. ఈ పోటీ ప్రపంచంలో కంపెనీలు ఎప్పుడూ సౌలభ్యం ఉన్న చోటికే వెళ్తాయనేది కాదనలేని సత్యం.

# ఇరాన్ యుద్ధాన్ని బంగారంపై అస్త్రంగా వాడుకుంటున్న చైనా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పునాదులపై భారీ స్కెచ్..



ప్రపంచ దేశాలు యుద్ధ మేఘాలు.. క్షిపణి దాడులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో అట్టుడుకుతున్న వేళ, చైనా మాత్రం అత్యంత వ్యూహాత్మకంగా, నిశ్శబ్దంగా తన ఆర్థిక పునాదులను పటిష్టం చేసుకుంటోంది. దీనికోసం ఆ దేశం ఎంచుకున్న ప్రధాన మార్గం 'బంగారం'. పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా (ాదీూజ) వరుసగా 16 నెలల పాటు విరామం లేకుండా బంగారు నిల్వలను పెంచుకుంటూ పోవడం కేవలం ఒక పెట్టుబడి చర్య మాత్రమే కాదు.అది అమెరికా డాలర్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా సిద్ధం చేసుకుంటున్న ఒక శక్తివంతమైన 'బీమా పాలసీ' అని విశ్లేషకులు భావిస్తున్నారు. 2026 మార్చి నాటికి అందిన గణాంకాల ప్రకారం, చైనా అధికారిక బంగారు నిల్వలు 2,309 టన్నులకు చేరుకున్నాయి. వీటి విలువ సుమారు 387.6 బిలియన్ డాలర్లు. గత 20 నెలల్లోనే చైనా విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటా రెట్టింపు కావడం ఆ దేశం యొక్క సుదీర్ఘ లక్ష్యాలను స్పష్టం చేస్తోంది.అయితే, అధికారికంగా కనిపిస్తున్న ఈ 2,309 టన్నులు కేవలం మంచుకొండ కొన మాత్రమేనని.. అసలు కథ అంతకంటే చాలా లోతుగా ఉందని ప్రపంచ ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. షాంఘై గోల్డ్ ఎక్స్ఛేంజ్ ద్వారా జరుగుతున్న లావాదేవీలు, హాంగ్ కాంగ్ దిగుమతులు, రష్యాతో నేరుగా చేసుకుంటున్న ఒప్పందాలు, ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా సేకరిస్తున్న బంగారాన్ని లెక్కలోకి తీసుకుంటే.. చైనా వాస్తవ నిల్వలు అధికారిక గణాంకాల కంటే రెండు నుండి పది రెట్లు ఎక్కువగా ఉండవచ్చు.చైనా తన సేకరణ వ్యవస్థను ఎంత తెలివిగా రూపొందించిందంటే, షాంఘై గోల్డ్ ఎక్స్ఛేంజ్‌లో కొనుగోలు చేసిన బంగారాన్ని భౌతికంగా తప్పనిసరిగా తీసుకోవాలి. ఒకసారి బంగారం ఆ ఖజానా నుండి బయటకు వెళ్తే, అది ట్రాకింగ్ వ్యవస్థ నుండి పూర్తిగా మాయమైపోతుంది. తద్వారా ఆ నిల్వలు ఎక్కడున్నాయో ఎవరికీ తెలియకుండా పోతుంది.అమెరికాకు చైనా గట్టి హెచ్చరిక.. చైనా వల్ల ప్రపంచానికి ముప్పు అనే అసత్య ప్రచారం ఆపాలని ఘాటు వార్నింగ్..అమెరికాకు చైనా గట్టి హెచ్చరిక.. చైనా వల్ల ప్రపంచానికి ముప్పు అనే అసత్య ప్రచారం ఆపాలని ఘాటు వార్నింగ్..చైనా అనుసరిస్తున్న ఈ వ్యూహంలో కేవలం మాత్రమే లేదు. అది చమురు, ఎరువులు, సైనిక శక్తిని కూడా ఒకేసారి బలోపేతం చేసుకుంటోంది. ప్రపంచ మార్కెట్లో చౌకగా లభించే చమురును నిల్వ చేయడం, ఎరువుల ఎగుమతులపై ఆంక్షలు విధించడం ద్వారా ఇతర దేశాల వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేయడం వంటి చర్యలు ఇందులో భాగమే. భవిష్యత్తులో అమెరికా డాలర్ బలహీనపడినా లేదా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో ఆకస్మిక మార్పులు సంభవించినా, ఏ దేశం కూడా స్తంభింపజేయలేని 'బంగారు కవచాన్ని' చైనా నిర్మించుకుంటోంది. ఈ నిల్వలను తరలించడానికి సముద్ర మార్గాలు లేదా పైప్‌లైన్లపై ఆధారపడాల్సిన అవసరం లేకపోవడం చైనాకు అదనపు బలాన్ని ఇస్తోంది.ప్రస్తుతం మార్కెట్‌లో ఒక వింత ధోరణి కనిపిస్తోంది. సాధారణ పెట్టుబడిదారులు కాగితపు బంగారం వైపు మొగ్గు చూపుతుంటే, చైనా వంటి అగ్రరాజ్యాలు మాత్రం భౌతిక బంగారాన్ని తమ ఖజానాల్లో నింపుకుంటున్నాయి. ఇది కాగితపు రూపంలోని విలువకు మరియు వాస్తవ ఆస్తికి మధ్య ఉన్న అంతరాన్ని పెంచుతోంది. చైనా కేవలం బంగారం కొనుగోలుదారుగా మాత్రమే కాకుండా, ఫ్యూచర్స్ మార్కెట్లో ఆర్థిక శక్తిని శాసించే స్థాయికి చేరుకుంటోంది. ఈ రహస్య నిల్వలు, అధికారిక సేకరణలు చూస్తుంటే, రాబోయే పదేళ్లలో ప్రపంచ ఆర్థిక సమతుల్యత పూర్తిగా మారిపోయే అవకాశం ఉందని స్పష్టమవుతోంది. అమెరికా డాలర్‌కు ప్రత్యామ్నాయంగా ఒక కొత్త వ్యవస్థను నిర్మించడంలో చైనా వేస్తున్న ఈ అడుగులు ప్రపంచ ఆర్థిక క్రమాన్ని తిరగరాసేలా ఉన్నాయి.డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి.

# వెండితో పోలిస్తే బంగారం సేఫేనా

## ఈ రిపోర్ట్ చూస్తే మీ పెట్టుబడి ప్లాన్ మార్చుకుంటారు!



ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు , అనిశ్చితి వల్ల బంగారం ధరలు ఒక్కసారిగా పుంజుకున్నాయి. 2024 ప్రారంభం నుండి బంగారం అద్భుతమైన రిటర్న్స్‌ను ఇస్తోంది. అయితే అనుభవజ్ఞులైన ఇన్వెస్టర్లు మాత్రం ఒక విషయాన్ని గట్టిగా గుర్తు చేస్తున్నారు. బంగారం ధరలు పెరిగినంత వేగంగానే ఒక్కోసారి నిరాశపరుస్తాయని వారు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా 2026 ప్రారంభంలో బంగారం ధరలు ఔన్స్‌కు 5,500 డాలర్ల మార్కును దాటాయి. ధరలు ఆ తర్వాత స్వల్పంగా తగ్గుతూ వస్తున్నాయి. ఈ రోజు (మార్చి 22) నాటికి పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర సుమారు రూ.1,45,970 వద్ద కొనసాగుతోంది. అదే విధంగా 22 క్యారెట్ల బంగారం ధర కూడా తగ్గి రూ.1,33,800 వద్ద ట్రేడవుతోంది.బంగారం ఎప్పుడు పెరుగుతుందిసాధారణంగా ప్రపంచంలో యుద్ధాలు లేదా ఆర్థిక సంక్షోభాలు వచ్చినప్పుడు బంగారం ధరలు పెరుగుతాయి. ఉదాహరణకు.. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పుడు పసిడి ధర 2,000 డాలర్లను దాటింది. అలాగే 2020 కోవిడ్ సమయంలో స్టాక్ మార్కెట్లు 30 శాతం పడిపోయినా, బంగారం మాత్రం స్థిరంగా ఉండి ఆ తర్వాత 36 శాతం లాభాలను ఇచ్చింది. అంటే మార్కెట్లో భయం ఉన్నప్పుడు బంగారం పెరుగుతుంది. ఆర్థిక వ్యవస్థ బాగున్నప్పుడు తగ్గుతుంది. గడచిన 2025లో వచ్చిన ర్యాలీ వల్ల బంగారం ఏకంగా 65 శాతం లాభాలను అందించడం విశేషం.స్టాక్స్ వర్సెస్ గోల్డ్: ఏది బెస్ట్‌చాలామంది బంగారం అనేది ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే ఆస్తి అని భావిస్తారు. కానీ గత 40 ఏళ్ల డేటాను పరిశీలిస్తే, బంగారం కంటే స్టాక్ మార్కెట్లే ఎక్కువ లాభాలను ఇచ్చాయని నిపుణులు చెబుతున్నారు. 1985 నుండి 2025 మధ్య కాలంలో ూ&ూ 500 స్టాక్స్ ఏటా 11.9 శాతం రిటర్న్స్ ఇస్తే, బంగారం కేవలం 6.7 శాతం మాత్రమే ఇచ్చింది. ద్రవ్యోల్బణం తర్వాత చూస్తే స్టాక్స్ 8.9 శాతం లాభాలను ఇస్తే, బంగారం కేవలం 3.8 శాతం దగ్గరే ఆగిపోయింది. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు స్టాక్స్ , బాండ్లే మేలని గణాంకాలు చెపుతున్నాయి. 1989 నుండి 1999 మధ్య ఆర్థిక వృద్ధి బలంగా ఉన్నప్పుడు బంగారం ధర ఏకంగా 27 శాతం పడిపోయిన విషయాన్ని మనం మర్చిపోకూడదు.వెండితో పోలిస్తే బంగారం సురక్షితమేనావెండి ధరలు బంగారంతో పోలిస్తే చాలా వేగంగా మారుతుంటాయి. 2025లో వెండి ధరలు 150 శాతం పెరిగినప్పటికీ, 2026 ఫిబ్రవరిలో కేవలం ఒక్క వారంలోనే సగం విలువను కోల్పోయాయి. అందుకే స్థిరత్వం కోరుకునే వారికి వెండి కంటే బంగారమే సురక్షితమని నిపుణుల అభిప్రాయం.ఏదేమైనా బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్నప్పటికీ, కళ్ళు మూసుకుని భారీగా పెట్టుబడి పెట్టడం ప్రమాదకరం. బంగారం అనేది మీ పోర్ట్‌ఫోలియోలో కేవలం రక్షణ కవచం లాంటిది మాత్రమే. ఇది ఆపద కాలంలో ఆదుకుంటుంది కానీ, దీర్ఘకాలంలో భారీ సంపదను సృష్టించడంలో స్టాక్ మార్కెట్లతో పోటీ పడలేదు. 1971-80 మధ్య కాలంలో బంగారం 40 శాతం వార్షిక వృద్ధిని చూపించినా ఆ తర్వాత 1980 నుండి సగటున కేవలం 6 శాతం లాభాలను మాత్రమే ఇచ్చింది. కాబట్టి, ప్రస్తుత మార్కెట్ ఒడిదుడుకులను గమనిస్తూ, కేవలం లాభాల కోసమే కాకుండా భవిష్యత్తు రక్షణ కోసం కొంత మేర బంగారాన్ని కలిగి ఉండటం మంచిది.

# ఒకే ఒక్క ప్రాజెక్ట్.. లక్షన్నర కోట్ల పెట్టుబడి!

## ఏపీ తలరాత మారబోతోందా




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదిక కాబోతోంది. రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని మలుపు తిప్పే విధంగా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట వద్ద 'ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా' రాబోతోంది. దీని గురించి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట వద్ద భారీ స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు (మార్చి 23న) శంకుస్థాపన చేయనున్నారు. అమరావతి నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో సీఎం, కేంద్ర మంత్రులు, పారిశ్రామిక దిగ్గజాలు ఈ ప్రాజెక్టు శంకుస్థాపను రానున్నారు.లక్ష మందికి ఉపాధి అవకాశాలు!ఈ ప్రాజెక్ట్ కేవలం ఒక ఫ్యాక్టరీ మాత్రమే కాదు, ఇది రాష్ట్ర నిరుద్యోగ యువతకు ఒక వరం. దాదాపు రూ. 1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న ఈ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు ఒక లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో రెండు దశల్లో ఈ ప్లాంట్‌ను అభివృద్ధి చేయనున్నారు.రియల్ ఎస్టేట్, వ్యాపార వృద్ధినక్కపల్లి ప్రాంతంలో ఈ స్థాయి భారీ పరిశ్రమ రావడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి భారీ డిమాండ్ ఏర్పడనుంది. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ఒక మెగా ఇండస్ట్రియల్ హబ్‌గా మారబోతోంది. ప్లాంట్ నిర్మాణానికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, సర్వీస్ సెంటర్లు రావడం వల్ల స్థానిక వ్యాపారాలు ఊపందుకుంటాయి. స్టీల్ ప్లాంట్ మోడల్‌ను పరిశీలించిన అనంతరం సీఎం పలు కీలక ఒప్పందాలపై (వీశీఖం) సంతకాలు చేయనున్నారు.రవాణా, మౌలిక సదుపాయాల విప్లవంఈ ప్రాజెక్టును విజయవంతం చేసేందుకు ప్రభుత్వం రవాణా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్లాంట్‌ను జాతీయ రహదారి కి అనుసంధానిస్తూ అత్యాధునిక ఫోర్-లేన్ రోడ్డును అభివృద్ధి చేస్తున్నారు. అంతేకాకుండా, రూ. 11,198 కోట్ల అదనపు పెట్టుబడితో 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల 'సొంత పోర్టు'ను కూడా నిర్మిస్తోంది. దీనివల్ల ఎగుమతి, దిగుమతులు సులభతరం కావడమే కాకుండా, రవాణా రంగంలో మరో 6,000 మందికి కొత్తగా ఉద్యోగాలు వస్తాయి.ఏదేమైనా అమరావతి వేదికగా ఏపీని పారిశ్రామిక గమ్యస్థానంగా మార్చాలని సంకల్పించిన ప్రభుత్వం.. ఈ స్టీల్ ప్లాంట్‌తో ఒక పెద్ద విజయాన్ని అందుకుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ వంటి ప్రముఖులు పాల్గొంటున్నారు. లక్ష్మీ మిట్టల్ వంటి ప్రపంచ స్థాయి పారిశ్రామికవేత్తలు ఏపీకి రావడం రాష్ట్ర భవిష్యత్తుపై నమ్మకాన్ని పెంచుతోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఏపీ స్టీల్ మార్కెట్‌లో అగ్రగామిగా నిలవడం ఖాయం.



# 'పెద్ది' ఐటెం సాంగ్‌లో మృణాల్ ఠాకూర్.. రామ్ చరణ్‌తో స్పెషల్ డ్యాన్స్‌కు సిద్ధమా?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది'పై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఏప్రిల్ 30న విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మిగిలి ఉన్న కీలక అంశాల్లో ఒకటైన ఐటెం సాంగ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు బుచ్చిబాబు సన స్పెషల్ సాంగ్ కోసం సరైన హీరోయిన్ ఎంపికపై కొంతకాలంగా తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. మొదట ఈ పాటలో ముగ్గురు లేదా నలుగురు హీరోయిన్లను తీసుకోవాలనే ఆలోచన ఉన్నప్పటికీ, సమయం తక్కువగా ఉండటంతో ఆ ప్లాన్‌ను విరమించుకున్నట్లు సమాచారం. తాజాగా ఈ స్పెషల్ సాంగ్‌లో రామ్ చరణ్ సరసన నటించేందుకు మృణాల్ ఠాకూర్‌ని ఎంపిక చేసినట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వాస్తవానికి ఈ వార్త కొద్దిరోజుల క్రితమే వినిపించినా, అధికారికంగా ఎలాంటి క్లారిటీ లేదు. అయితే ఇటీవల మృణాల్ ఠాకూర్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు, ఆమె హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలియజేసే పోస్టులు ఈ వార్తలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. ఆమె 'పెద్ది' పాట షూట్ కోసమే నగరానికి వచ్చినట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. ఇక మృణాల్ ప్రస్తుతం అడివి శేష్‌తో కలిసి నటిస్తున్న 'డెకాయిట్' సినిమా ప్రమోషన్లతో కూడా బిజీగా ఉన్నారు. ఏప్రిల్ 10న విడుదల కానున్న ఈ చిత్రం కోసం ఆమె డేట్లను టీమ్ ప్రత్యేకంగా ప్లాన్ చేసింది. ఈ ప్రమోషన్ల మధ్యలో లభించే గ్యాప్‌లోనే 'పెద్ది' ఐటెం సాంగ్ షూట్ పూర్తి చేయాలని యూనిట్ భావిస్తోంది.వీశీజఱవం మరో ఆసక్తికర విషయం ఏమిటంటే, ఈ పాటలో మృణాల్ ఠాకూర్‌తో పాటు జాన్వీ కపూర్ కూడా కనిపించే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా దర్శకుడు బుచ్చిబాబు ఈ సినిమా నుంచి టీజర్ లేదా ట్రైలర్ రూపంలో స్పెషల్ అప్డేట్ ఇవ్వొచ్చని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఇదిలా ఉండగా, 'పెద్ది' సినిమా వాయిదా పడుతుందనే ప్రచారాలకు చిత్రబృందం ఇప్పటికే చెక్ పెట్టింది.

# అల్లు అర్జున్- అట్లీ సినిమాలో అనుష్క

ఐకాన్ స్టార్ అ?ల్లు అర్జున్- అట్లీ ప్రాజెక్ట్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరోయిన్ నటించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాతోనే ఆమె టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనుందని ప్రచారం జరుగుతుంది. పుష్ప-2 తర్వాత బాలీవుడ్‌లో అల్లు అర్జున్‌కు భారీ క్రేజ్ ఏర్పడింది. దీంతో తను నటించబోయే సినిమాల్లో హిందీ హీరోయిన్లనే ఎంపిక చేస్తున్నట్లు టాక్. ఇప్పటికే అట్లీ సినిమా కోసం దీపికా పదుకోణ్‌ను తీసుకున్నారు. లోకేశ్ కనగరాజ్ మూవీ కోసం శ్రద్ధా కపూర్ పేరు పరిశీలనలో ఉంది. ఇంతలోనే మరో క్రేజ్ హీరోయిన్ పేరు తెరపైకి రావడం విశేషం. అల్లు అర్జున్- అట్లీ మూవీ కోసం అనుష్క శర్మను తీసుకోనున్నట్లు బాలీవుడ్‌లో కథనాలు వస్తున్నాయి. దీనిపై ఇంకా అధికారిక ధృవీకరణ లేదు. కానీ, ఈ వార్త వైరల్ అవుతుంది. ఒకవేళ ఇది నిజమైతే, అనుష్క ఈ చిత్రంతో తెలుగులో అరంగేట్రం చేయనున్నారు. క్రికెటర్ కోహ్లీతో వివాహం తర్వాత అనుష్క కాస్త సినిమాలు తగ్గించిన విషయం తెలిసిందే. అయితే, అల్లు అర్జున్‌తో సినిమా కావడంతో ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా, సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. ఈ సైన్స్‌ఫిక్షన్ మూవీలో హీరో పాత్ర మూడు విభిన్న కోణాల్లో సాగుతుందని టాక్. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ, విజువల్ ఎఫెక్ట్స్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ చిత్రంలో మరో ఇద్దరు హీరోయిన్లకు అవకాశం ఉందని మొదటి నుంచి ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ దీపికా పదుకొణ్‌తో పాటు అనుష్క శర్మ ఎంట్రీ ఇస్తే ఇదో సంచలనంగా మారడం ఖాయం.



# బర్త్‌డే పార్టీకి లంగా ఓణితో వెళ్లలేం కదా.. మహిళల డ్రెస్సింగ్‌పై నిహారిక కామెంట్స్

మహిళల వస్త్రధారణ పై నిహారిక ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఎలాంది దుస్తులు ధరించాలనేది వారిష్టం కానీ, సమాజాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని మెలగాలని ఆమె అన్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మహిళల వస్త్రధారణ గురించి మాట్లాడుతూ.. 'నా వరకు అయితే నాలుగు గోడల మధ్య ఉన్నప్పుడు ఇష్టం వచ్చిన దుస్తులు ధరించొచ్చు. కానీ బయటకు వచ్చిన తర్వాత మనం సొసైటీతో ఎన్నో రిలేషన్స్ పెట్టుకొని ఉంటాం, వాటికి అనుగుణంగానే వస్త్రధారణ ఉండాలి. నేను ఏదైనా ఒక పెళ్లికి వెళితే కచ్చితంగా చీర కట్టుకొనే వెళ్తాను. అలాగే నా ఫ్రెండ్ బర్త్‌డే పార్టీకి వెళితే లంగా ఓణి వేసుకొని వెళ్లలేను కదా? అలా వెళ్తే.. అందరూ కింది నుంచి పైవరకు అలా చూస్తారు(నవ్వుతూ..). మనం వెళ్లే సందర్భాన్ని బట్టి దుస్తులు ఉండాలి. టీనేజ్ లో ఉన్నప్పుడు మన పేరెంట్స్ ఇలాంటి డ్రెస్ వేసుకొద్దు.. అలా రెడీ కావాలని చెబుతుంటారు. అది మనకు కండీషన్లు పెట్టినట్లు కాదు..బయట సమాజం గురించి తెలియదు కాబట్టే వాళ్లు ప్రొటెక్ట్ చేస్తున్నారనీ అర్థం. నాక్కుడా నాన్న అలాంటి సలహా ఇచ్చేవారు. అమ్మ కూడా 'ఇది నీకు సెట్ అవ్వలేదు..అది వేసుకో బాగుంటుంది' అని చెప్పేది. అందులో తప్పేం లేదు. టీనేజ్ దాటిన తర్వాత కూడా అలాంటి కండీషన్లు పెట్టడం కరెక్ట్ కాదు. వాళ్లకు తెలుసు. ఏ డ్రెస్ వేసుకుంటే.. ఎలాంటి కామెంట్స్ చేస్తారో. మనం సమాజంలో తిరుగుతున్నాం కాబట్టి ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని దుస్తులు ధరించాలి' అని నిహారిక చెప్పుకొచ్చింది. నిహారిక కెరీర్ విషయానికొస్తే.. నటనకు కాస్త బ్రేక్ ఇచ్చి.. నిర్మాణ సంస్థపై ఫోకస్ చేసింది. తన బ్యానర్ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై వరుస సినిమాలు నిర్మించేందుకు రెడీ అవుతోంది. తాజాగా రాకాస అనే హర్రర్ కామెడీ చిత్రాన్ని నిర్మించింది.




# పెళ్లి తర్వాత కెరీర్ ముగియదు.. ఫ్యాషన్ వీక్‌లో షోస్టాపర్‌గా మెరిసిన మిసెస్ యూనివర్స్ షెర్రీ!



అంతర్జాతీయ వేదికపై భారతీయ కీర్తి పతాకాన్ని ఎగురవేసిన మిసెస్ యూనివర్స్ 2025 షెర్రీ సింగ్, మరోసారి వార్తల్లో నిలిచింది. తాజాగా ముంబైలో జరిగిన 'లక్మే ఫ్యాషన్ వీక్ 2026' రెండవ రోజున ఆమె తన అద్భుతమైన ర్యాంప్ వాక్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. 35 ఏళ్ల వయసులో కూడా తనలోని అజేయమైన శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శిస్తూ, వివాహం మరియు వయసుపై సమాజంలో పాతుకుపోయిన మూస ధోరణులను ఆమె సవాలు చేశారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ పవన్ సచ్‌దేవా రూపొందించిన ప్రత్యేకమైన 'ఖాదీ డెనిమ్' దుస్తుల్లో షెర్రీ సింగ్ షోస్టాపర్‌గా మెరిశారు. ఒక ట్రెంచ్ కోట్, బాంబర్ జాకెట్, స్కర్ట్ మరియు క్రిస్ప్ షర్ట్‌తో కూడిన ఈ కాంబినేషన్ అటు సౌకర్యాన్ని, ఇటు ఫ్యాషన్‌ను అద్భుతంగా ప్రతిబింబించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ఫ్యాషన్ అనేది కేవలం అందంగా కనిపించడం మాత్రమే కాదు, అది నా భావాలను వ్యక్తీకరించే ఒక మాధ్యమం. ఇది నాకు ఒక ప్రేమ భాష వంటిది. మీ కథను మళ్ళీ రాసుకోవడానికి వయసుతో సంబంధం లేదు. కలలను నిజం చేసుకోవడానికి ఎప్పుడూ ఆలస్యం కాదు. మీరు చేయాల్సిందల్లా ఆ అడుగు వేసే ధైర్యం చేయడం మాత్రమే అని షెర్రీ చెప్పుకోచ్చింది. ఇక షెర్రీ సింగ్ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకమైనది. గత ఏడాది ఫిలిప్పీన్స్‌లో జరిగిన మిసెస్ యూనివర్స్ పోటీల్లో 120కి పైగా దేశాల ప్రతినిధులను వెనక్కి నెట్టి, దాదాపు 48 ఏళ్ల తర్వాత ఈ కిరీటాన్ని గెలుచుకున్న మొదటి భారతీయురాలిగా ఆమె చరిత్ర సృష్టించారు.

# ఒకటి అలా.. మరొకటి ఇలా.. ఈసారి ఏమవుతుందో?



గతంలో పవన్ కల్యాణ్ వరస ఫ్లాప్ సినిమాలతో ఇబ్బంది పడుతున్నప్పుడు 'దబంగ్'ని రీమేక్ చేసి 'గబ్బర్ సింగ్' తీసిన దర్శకుడు హరీశ్ శంకర్ హిట్ కొట్టాడు. ఇది 2011లో జరిగింది. మూవీలో కంటెంట్‌తో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ ఉండేసరికి ప్రేక్షకులు ఆదరించారు. దాదాపు అదే టెంప్లేట్‌తో తీసిన 'ఉస్తాద్ భగత్ సింగ్' రీసెంట్‌గా థియేటర్లలోకి వచ్చింది. పవన్ అభిమానుల కోసం దీన్నే తీశానని హరీశ్ శంకర్ మొదటి నుంచి చెబుతూ వచ్చాడు. అందుకు తగ్గట్లే ఫ్యాన్స్‌కి తప్పితే సగటు ఆడియెన్స్‌కి నచ్చలేదు. బుకింగ్సే అందుకు నిదర్శనం.

ఇప్పుడు పవన్‌తో మరో సినిమా తీస్తానని హరీశ్ శంకర్ అంటున్నాడు. ఈసారి స్టోరీ కొత్తగా ఉంటుందని, అందరికీ నచ్చేలా తీస్తానని అంటున్నాడు. అయితే ఈ దర్శకుడు మూవీ చేస్తానని అనడం బాగానే ఉంది గానీ పవన్ ఒప్పుకొన్నాడా లేదా అనేది మాత్రం చెప్పలేదు. ప్రస్తుతం పవన్ చేతిలో సురేందర్ రెడ్డి మూవీ, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో ఒప్పుకొన్న ప్రాజెక్ట్ ఉన్నాయి. వీటి తర్వాత మూవీస్ చేస్తాడా అనేది సందేహమే. హరీశ్ శంకర్ ట్రాక్ రికార్డ్ చూస్తే.. అప్పుడెప్పుడో వచ్చిన 'గబ్బర్ సింగ్' హిట్ అయింది. తర్వాత చేసిన వాటిలో దువ్వాడ జగన్నాథం, సుబ్రమణ్యం ఫర్ సేల్ ఉన్నంతలో ఆకట్టుకున్నాయి. గద్దలకొండ గణేశ్, మిస్టర్ బచ్చన్ లాంటి రీమేక్స్ అయితే బాక్సాఫీస్ దగ్గర ఏ మాత్రం మెప్పించలేకపోయాయి. ఇప్పుడు తీసిన 'ఉస్తాద్..' ప్రకటించి, పూర్తి చేసి రిలీజ్ చేయడానికే ఐదేళ్లు పట్టేసింది. ఇప్పుడు మరో సినిమా అంటే అయ్యే పనేనా అని మాట్లాడుకుంటున్నారు. ఒకవేళ పవన్ ఒప్పుకొన్న ప్రొడ్యూసర్ ఎవరనేది చూడాలి?

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040